PRGI RNI : TGTEL/25/A5065

vaartha sandhya

# వార్త సంధ్య

తెలుగు దిన పత్రిక

నిజం నిర్భయంగా మీ ముందుకు

vaarthasadhya@gmail.com

epaper.vaarthasadhya.com

విలేకరులు కావలెను!

మా వార్త సంధ్య పత్రిక మరియు CM NEWS TV టీవీ కోసం

తెలంగాణ & ఆంధ్రప్రదేశ్

హైదరాబాద్ & అమరావతి

మరియు జిల్లాల వ్యాప్తంగా కావలెను.

CM NEWS For The People

విద్య, వైద్య, ఆరోగ్య, సామాజిక,
రాజకీయ మరియు ప్రజా సమస్యలపై
పరిశోధనాత్మక వార్తల సేకరణ కొరకు
జిల్లా స్థాయి విలేకరులు కావలెను.

ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి

7396122101 vaarthasadhya@gmail.com

9951751662 epaper.vaarthasadhya.com

13-22/42, Plot No.253, VR Nagar Colony, Gaddiannaram, Ranga Reddy Dist. - Hyderabad, Telangana 500060

Published From : Rangareddy VOLUME : 01 Issue : 274 Friday, 25-09-2026 Editor : Seggem Kiran Kumar Pages : 08 Price : 6/-

Hyderabad, Mahbubnagar, Medak, Nalgonda, Nizamabad, Adilabad, Karimnagar, Warangal, Khammam, Bhadradri Kothagudem , Mahabubabad, Medchal--Malkajgiri, Yadadri Bhuvanagiri, Suryapet, Siddipet

## ఎమ్మెల్యే పదవికి దానం

# అనర్హుడే

### దానం నాగేందర్ పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీంకోర్టు



- హైకోర్టు తీర్పులో జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదని స్పష్టీకరణ
- బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచి కాంగ్రెస్ అభ్యర్థిగా లోక్‌సభకు పోటీ
- పార్టీ మారి మరో పార్టీ తరపున పోటీ చేయడం పదో షెడ్యూల్ పరిధిలోకి వస్తుందని కోర్టు వ్యాఖ్య
- 2024 ఏప్రిల్ 23 నుంచే అనర్హత అమల్లోకి వస్తుందని హైకోర్టు తీర్పు
- ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం ఖాళీగా పరిగణించేందుకు మార్గం సుగమం
- పదో షెడ్యూల్‌లోని 2(1)(బి) నిబంధన వర్తించదన్న సుప్రీంకోర్టు
- పార్టీ విప్‌కు వ్యతిరేకంగా ఓటింగ్‌కు మాత్రమే 2(1)(బి) వర్తిస్తుందని స్పష్టీకరణ
- పార్టీ సభ్యత్వాన్ని వదులుకోవడానికి 2(1)(ఎ) నిబంధన వర్తిస్తుందని వెల్లడి
- దానం తరపు న్యాయవాది వాదనలను తోసిపుచ్చిన ధర్మాసనం
- దానం కేసులో 'ఫిక్స్‌డ్ డిపాజిట్' అంటూ జస్టిస్ జయ్‌మాల్య బాగ్చి వ్యాఖ్య
- దానం నాగేందర్ అనర్హతపై హైకోర్టు తీర్పును సమర్థించిన సుప్రీంకోర్టు ధర్మాసనం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి:
ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) నుంచి కాంగ్రెస్‌లోకి మారిన నేపథ్యంలో తెలంగాణ హైకోర్టు ఆయనను ఎమ్మెల్యేగా అనర్హుడిగా ప్రకటిస్తూ ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు గురువారం కొట్టివేసింది. భారత రాజ్యాంగంలోని పదో షెడ్యూల్ (యాంటీ డిఫెక్షన్ చట్టం) కింద దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేసే విషయంలో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పులో జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదని

-మిగతా 2 లో



## జ్ఞానేష్ కుమార్ దేశద్రోహి?

- భారత ఎన్నికలు రిగ్గింగ్ అవుతున్నాయంటూ రాహుల్ ఆరోపణ
- తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్
- గత 10 నెలల్లో ఇద్దరు ఈసీలు 14 సార్లు అభ్యంతరాలు తెలిపినట్లు నివేదిక
- ఓట్ల చోరీతో ప్రజాస్వామ్యం బలహీనమవుతోందని వ్యాఖ్య
- తాను చేస్తున్న ఆరోపణలకు ఆధారాలున్నాయని రాహుల్ వెల్లడి
- జ్ఞానేష్ కుమార్ కుట్రదారుల్లో అగ్రస్థానంలో ఉన్నారని ఆరోపణ
- ఆరు నెలల్లో మరిన్ని వివరాలు వెల్లడిస్తామని రాహుల్ వ్యాఖ్య
- ఈసీలో విభేదాలపై నిర్ణయాలు ఏకగ్రీవంగానే ఉంటాయని కమిషన్ స్పష్టీకరణ



## దంచికొట్టిన వానలు

- సగం రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు
- పిడుగుపాటుకు ముగ్గురు కూలీలు మృతి
- నేలకొరిగిన చెట్లు, విద్యుత్ స్తంభాలు
- మరో 2 రోజులు భారీ వర్షాలకు అవకాశం

హైదరాబాద్,
బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం బుధవారం అర్ధరాత్రి కళింగపట్నం వద్ద తీరాన్ని తాకింది. దీంతో గురువారం జయశంకర్ భూపాలపల్లి, ఖమ్మం జిల్లాల్లో కొన్ని చోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిశాయి. హనుమకొండ, జనగామ, కరీంనగర్, సూర్యాపేట, వరంగల్, ఖమ్మం, కుమ్రం భీం, మహబూబాబాద్, రాజన్న సిరిసిల్ల, భద్రాద్రి-కొత్తగూడెం, మంచిర్యాల, నల్లగొండ, పెద్దపల్లి, సిద్దిపేట, వనపర్తి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వానలు పడ్డాయి. కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో భారీ వర్షాలు, ఈదురుగాలులు బీభత్సం సృష్టించాయి. బూర్గంపాడు మండలం మొరంపల్లి బంజర్‌లో చెట్లు, విద్యుత్తు స్తంభాలు నేలకొరిగాయి.

-మిగతా 2 లో

## సీఈసీకి సీజేపీ అల్టిమేటం

- 48 గంటల్లో రాజీనామా చేయాలి
- లేకపోతే దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపడతాం
- ఢిల్లీలో 'జంతర్‌మంతర్--2.0' పేరుతో నిరవధిక నిరసన
- ఎన్నికల సంఘం ఓటర్ల హక్కులకు భంగం కలిగిస్తోందని ఆరోపణ
- బ్యాలెట్ పేపర్లతోనే ఎన్నికలు నిర్వహించాలి
- ఎస్ఐఆర్‌లో 13 కోట్లకుపైగా ఓటర్ల పేర్లు తొలగించారని ఆరోపణ
- తొలగించిన ఓటర్లకు సమర్థవంతమైన పునఃపరిశీలన అవకాశం కల్పించాలి
- ఓటర్ల తొలగింపుపై ఎన్నికల సంఘం స్పష్టత ఇవ్వాలి
- ఈవీఎంలను హ్యాక్ చేసే అవకాశం ఉందని సీజేపీ నేతల ఆరోపణ
- ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధంగా సీఈసీ వ్యవహరిస్తున్నారని విమర్శ



## స్కూళ్ల దగ్గర జంక్‌ఫుడ్‌కు నో!

- స్కూళ్లకు 50 మీటర్ల పరిధిలో జంక్‌ఫుడ్ విక్రయాలపై నియంత్రణ
- అధిక కొవ్వు, చక్కెర ఉన్న ఆహార పదార్థాలపై నిబంధనలు
- పిల్లల్లో ఊబకాయం పెరుగుతుండటంపై ప్రభుత్వ ఆందోళన
- దేశవ్యాప్తంగా 15 లక్షల స్కూళ్ల పరిసరాలపై ప్రభావం
- కుటుంబాలు నిర్వహించే దుకాణాలు, హోటళ్లకూ నిబంధనల ప్రభావం
- ఆహార స్టాండ్లు, అధిక చక్కెర పానీయాల విక్రయాలపైనా ప్రభావం
- బహుళజాతి సంస్థల వ్యాపారాలపైనా ప్రభావం పడే అవకాశం
- చిన్న వయసులోనే అనారోగ్యకర ఆహార అలవాట్లను దూరం చేయాలన్న ఎఫ్ఎస్ఎస్ఏఐ







## క్షుద్ర పూజలంటూ తప్పుడు ప్రచారం

- తనపై తప్పుడు ఆరోపణలు చేసిన కాంగ్రెస్ నేతలపై పరువునష్టం దావా
- మహేశ్‌కుమార్ గౌడ్, అద్దంకి దయాకర్‌కు ఇప్పటికే లీగల్ నోటీసులు
- ప్రజా సమస్యలను ప్రశ్నిస్తే కేసులు.. హామీలపై అడిగితే డైవర్షన్ రాజకీయాలని విమర్శ
- శాసనసభలో తప్పుడు వివరాలు చెబుతున్నా పట్టించుకోవడం లేదని ఆరోపణ
- మూడేండ్లు గడిచినా డిప్యూటీ స్పీకర్ నియామకం జరగలేదని విమర్శ
- సభా హక్కుల ఉల్లంఘన ఫిర్యాదులపై ప్రివిలేజెస్ కమిటీకి చైర్మన్ లేరని వ్యాఖ్య
- దానం నాగేందర్ అనర్హతపై సుప్రీంకోర్టు తీర్పు కీలకమని వెల్లడి
- పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్న వారికి ఈ తీర్పు గుణపాఠమని వ్యాఖ్య
- పార్టీ మారిన మిగతా ఎమ్మెల్యేలతోనూ రాజీనామా చేయించి ఎన్నికలకు రావాలని సవాల్
- దానం విషయంలో సుప్రీంకోర్టు తీర్పుతో తమ వాదనకు బలం చేకూరిందన్న హరీశ్‌రావు

-సుల్తాన్ బజార్

క్షుద్ర పూజలు చేశారంటూ తనపై తప్పుడు ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నేతలు బి.మహేశ్‌కుమార్ గౌడ్, అద్దంకి దయాకర్‌పై పరువునష్టం కేసు దాఖలు చేశామని, ఎంతటి వారినైనా వదిలిపెట్టేది లేదని బీఆర్ఎస్ ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, ఎమ్మెల్యే టి.హరీశ్‌రావు అన్నారు. తనపై తప్పుడు ప్రచారం చేశారంటూ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ కు ఇప్పటికే లీగల్ నోటీసులు పంపించారు. అలాగే కోర్టులో పరువు నష్టం దావా వేశారు. ఈ మేరకు గురువారం నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టుకు స్వయంగా హాజరైన హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. తనపై చేసిన ఆరోపణలకు సంబంధించిన ఆధారాలతో కోర్టును ఆశ్రయించామని, వచ్చే బుధవారం మరోసారి విచారణకు పిలిచారని, స్టేట్‌మెంట్లు నమోదు చేస్తామని చెప్పినట్లు వెల్లడించారు. దేవాల యాలకు వెళితే క్షుద్ర పూజలు

-మిగతా 2 లో

## ఖైరతాబాద్ బడా గణేష్ నిమజ్జనానికి

# సర్వం సిద్ధం

### పటిష్టమైన పోలీసు బందోబస్తు మధ్య సాగనున్న మహా శోభాయాత్ర




- మధ్యాహ్నం 12 గంటలలోపే నిమజ్జనం పూర్తి చేసేలా పకడ్బందీ ప్రణాళిక
- ట్రాఫిక్ ఆంక్షలు, ప్రత్యామ్నాయ మార్గాల ప్రకటన
- హుస్సేన్‌సాగర్ తీరాన ప్రత్యేక క్రేన్లు, అప్‌గ్రేడ్ చేసిన ప్లాట్‌ఫారమ్‌లు
- ఒకే రోజులో నిమజ్జనాలు ముగించేలా యంత్రాంగం కసరత్తు
- సెప్టెంబర్ 25న ఉదయం 6 గంటలకు శోభాయాత్ర ప్రారంభం
- తొమ్మిది రోజులపాటు లక్షలాది మంది భక్తులతో ఖైరతాబాద్‌లో సందడి
- విగ్రహం తరలింపులో భాగంగా షెడ్లు, బారికేడ్ల తొలగింపు
- ఖైరతాబాద్, ట్యాంక్‌బండ్, నెక్లెస్ రోడ్డులో ట్రాఫిక్ ఆంక్షలు
- సీసీ కెమెరాలతో నిఘా.. కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి పర్యవేక్షణ
- సున్నిత ప్రాంతాల్లో ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు
- భక్తులు పోలీసుల సూచనలు పాటించి సహకరించాలని అధికారుల విజ్ఞప్తి

హైదరాబాద్‌లో గణేష్ నిమజ్జనోత్సవాలకు సర్వం సిద్ధమైంది. ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనానికి అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. సెప్టెంబర్ 25న ఉదయం 6 గంటలకు ప్రారంభమయ్యే శోభాయాత్రను మధ్యాహ్నం 12 గంటలోపు హుస్సేన్‌సాగర్ వద్దకు చేర్చి నిమజ్జనం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. భారీ పోలీసు బందోబస్తుతోపాటు ప్రధాన మార్గాల్లో ట్రాఫిక్ ఆంక్షలు, ప్రత్యామ్నాయ మార్గాలు అమలు చేయనున్నారు. సీసీ కెమెరాలతో నిఘా కొనసాగిస్తూ నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా అధికారులు చర్యలు చేపట్టారు.



## అఫ్గానిస్థాన్‌పై మరోసారి విరుచుకు పడ్డ పాక్

- 10 ప్రాంతాలపై వైమానిక, డ్రోన్ దాడులు
- అఫ్గాన్ నుంచి డ్రోన్లు చొరబడటానికి ప్రతీకారంగానే దాడులని పాక్ వెల్లడి
- డ్రోన్లను ప్రయోగించే, నిల్వ చేసే ప్రాంతాలే లక్ష్యంగా చేసుకున్నట్లు ప్రకటన
- ఎనిమిది డ్రోన్లను కూల్చివేసినట్లు పాక్ భద్రతా వర్గాల వెల్లడి
- దాడులు స్వీయ రక్షణ హక్కులో భాగమని పాక్ వాదన
- సెప్టెంబర్ 21న పక్తికా, కునార్‌లోనూ వైమానిక దాడులు
- తాజా దాడులతో పాక్-అఫ్గాన్ సరిహద్దుల్లో మళ్లీ ఉద్రిక్తత
- తాజా దాడుల్లో నలుగురు పౌరులు మృతి చెందినట్లు అఫ్గాన్ వర్గాల వెల్లడి
- పాక్ చర్యలను ఖండించిన అఫ్గాన్.. తగిన ప్రతిస్పందన ఇస్తామని హెచ్చరిక

వార్త సంధ్య
vaartha sandhya
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు
vaarthasadhya@gmail.com
epaper.vaarthasadhya.com

# స్కూళ్ల దగ్గర జంక్‌ఫుడ్ అమ్మకాలపై నిషేధం!




న్యూఢిల్లీ : అధిక కొవ్వు, చక్కెర ఉన్న ఆహార పదార్థాలను స్కూళ్లకు 50 మీటర్ల పరిధిలో అమ్మకుండా నియంత్రణ విధించేందుకు భారత్ సిద్ధమవుతున్నది! జంక్ ఫుడ్ వల్ల ప్రజల్లో ముఖ్యంగా పిల్లల్లో ఊబకాయం పెరగడంపై ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేస్తున్నది. ప్రతిపాదిత నిబంధనలు అమలైతే దేశంలో 15 లక్షల స్కూళ్లకు దగ్గరగా ఉండే కుటుంబాలు నిర్వహించే దుకాణాలు, హోటళ్లు, ఆహార స్టాండ్లు అమ్మే అధిక చక్కెర కలిగిన పానీయాలు, జంక్ ఫుడ్ అమ్మకాలపై తీవ్ర ప్రభావం పడుతుంది.బహుళ జాతి సంస్థల వ్యాపారాలపైనా దీని ప్రభావం గణనీయంగా ఉండొచ్చు. చిన్న వయస్సులోనే పిల్లలను అనారోగ్యకర అలవాట్లకు దూరంగా ఉంచేందుకు ఈ తరహా మార్పులు అవసరమని ఎఫ్ఎస్ఎస్ఏఐ సీఈవో రజిత్ పున్హానీ తెలిపారు.

# సీఈసీకి సీజేపీ అల్టిమేటం

-48 గంటల్లో రాజీనామా చేయాలి ...
-లేకుంటే దేశవ్యాప్తంగా ఆందోళన
-జంతర్‌మంతర్-2.0' చేపడతామన్న సీజేపీ నేతలు అభిజీత్ దీప్కే, సౌరవ్ దాస్, అశుతోష్ రంకా



-న్యూఢిల్లీ
కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌కు కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) అల్టిమేటం జారీ చేసింది. 48 గంటల్లోగా రాజీనామా చేయాలని డిమాండ్ చేసింది. లేకపోతే దేశవ్యాప్తంగా ఆందోళన చేపడతామని, ఢిల్లీలో 'జంతర్‌మంతర్-2.0' పేరుతో నిరవధిక నిరసనకు దిగుతామని హెచ్చరించింది. గురువారం నాడిక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీజేపీ కన్వీనర్ అభిజీత్ దీప్కే, కో కన్వీనర్లు సౌరవ్ దాస్, అశుతోష్ రంకా మాట్లాడారు. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ అతిపెద్ద జాతి వ్యతిరేకి అని, జ్ఞానేశ్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని, భారత ప్రజాస్వామ్యానికి ఆయన పెను ప్రమాదంగా మారినట్టు విమర్శించారు. ప్రజాస్వామ్య సూత్రాలకు వ్యతిరేకంగా ఆయన వ్యవహరిస్తున్నారని మండి పడ్డారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ నేతృత్వం లోని ఎన్నికల సంఘం ఓటర్ల హక్కులకు భంగం కలిగించేలా వ్యవహరిస్తోందని విమర్శించారు. సీఈసీగా ఆయన బాధ్యతలు చేపట్టిన తరువాతే, ఎవరికి ఓటు రావాలి, ఎవరికి ఓటు వద్దు అన్ని విషయాన్ని ప్రభుత్వం నిర్ణయిస్తోందని, ప్రజాస్వామ్యం అంటే ఇదేనా అంటూ ప్రశ్నించారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ మోడీ ఇంటి చప్రాసీగా మారారని మండిపడ్డారు. ఈవీఎంలను హ్యాక్ చేయవచ్చని, కాబట్టి బ్యాలెట్ పేపర్లను ఉపయోగించి ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ప్రపంచ వ్యాప్తంగా ఎన్నికలు బ్యాలెట్ పేపర్ల ద్వారానే నిర్వహిం చబడుతున్నాయని గుర్తు చేశారు. ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్)లో భారీ సంఖ్యలో ఓటర్ల పేర్లు తొలగించారంటూ ధ్వజమెత్తారు. 30 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని ముసాయిదా ఓటర్ల జాబితాల నుంచి 13 కోట్లకు పైగా పేర్లు తొలగించారని, ఇది రాజ్యాంగ విరుద్ధమని ఆయన పేర్కొన్నారు. ఈ తొలగింపులపై స్పష్టత ఇవ్వాలని, ప్రభావిత ఓటర్లకు సమర్థవంతమైన పునఃపరిశీలన అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. 13 కోట్ల మంది ఓటర్లను తొలగించడమేమీ చిన్న సంఖ్య కాదు అని, 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఎన్డీఏ, ప్రతిపక్షాల మధ్య తేడా కేవలం 2 శాతం ఓట్లు మాత్రమే అని తెలిపారు. 13 కోట్ల మంది ఓటర్లను డిలీట్ చేయడం అంటే, దాదాపు 13 నుంచి 14 శాతం ఓట్లను తొలిగించడమే అవుతుందని అన్నారు. ఆ 2 శాతం వ్యత్యాసాన్ని పెంచేందుకు జ్ఞానేశ్ కుమార్ ప్రయత్నాలు చేస్తున్నారా? అని ప్రశ్నించారు.

# క్షుద్ర పూజలంటూ తప్పుడు ప్రచారం

(మొదటి తరువాయి)

చేశారంటూ ఇష్టానుసారంగా మాట్లాడు తున్నారని విమర్శించారు. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నా రని, ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలు గురించి అడిగితే తమపై లేనిపోని ఆరోపణలు చేస్తూ డైవర్షన్ రాజకీ యాలకు పాల్పడుతు న్నారని అన్నారు. శాసనసభలో కూడా అనేక అంశాలపై తప్పుడు వివరాలు చెబుతున్నా రని, సభా హక్కుల ఉల్లంఘనపై స్పీకర్‌కు పలు మార్లు నోటీసులు ఇచ్చినా పట్టించు కోవడం లేదన్నారు. మూడేండ్లు గడిచినా డిప్యూటీ స్పీకర్ నియామకం జరగలేదని, సభా హక్కుల ఉల్లంఘన ఫిర్యాదులను పరిశీలించాల్సిన ప్రివిలేజెస్ కమిటీకి కూడా చైర్మెన్ లేరని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షాలను లక్ష్యంగా చేసుకోవడం తప్ప ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో నీటి, విద్యుత్ సమస్యలు నెలకొన్నా ప్రభుత్వం స్పందించడం లేదని ఆరోపించారు. ఎన్ని కేసులు పెట్టినా తమకు న్యాయస్థానాలపై నమ్మకం ఉందని తెలిపారు. దానం నాగేందర్ అనర్హత వ్యవహారంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు సీఎం రేవంత్‌రెడ్డికి చెంపపెట్టు వంటిదని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ రాజ్యాంగ విలువలను కాలరాస్తున్న వారికి ఈ తీర్పు గుణపాఠమని అన్నారు. రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకుని దేశవ్యాప్తంగా తిరిగే రాహుల్‌గాంధీకి తెలంగాణలో జరుగుతున్న పరిణామాలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. రాజ్యాంగంపై కాంగ్రెస్‌కు నిజంగా గౌరవం ఉంటే పార్టీ మారిన మిగతా ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఎన్నికలకు రావాలని సవాల్ విసిరారు. దానం నాగేందర్ విషయంలో సుప్రీంకోర్టు తీర్పుతో స్పీకర్ నిర్ణయంపై తమ వాదనకు బలం చేకూరిందని చెప్పారు. మిగతా పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల విషయంలోనూ ఇదే పరిస్థితి ఎదురవుతుందన్నారు

# దంచికొట్టిన వానలు

(మొదటి తరువాయి)

ఇండ్ల కప్పులు ఎగిరిపోయాయి. మణుగూరు సింగరేణి ఓపెన్ కాస్ట్ గనుల్లో బొగ్గు ఉత్పత్తి పూర్తిగా నిలిచిపోయింది. మహబూబాబాద్, ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో పాఠశాలలకు సెలవులు ప్రకటించారు. ఉమ్మడి వరంగల్, ఖమ్మం, పెద్దపల్లి, సూర్యాపేట జిల్లాలకు అధికారులు ఆరెంజ్ హెచ్చరిక జారీచేశారు. ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, మహబూబ్‌నగర్, నిజామాబాద్, నల్లగొండ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. ఖమ్మం జిల్లాలో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. తెలుగు రాష్ట్రాల్లో రెండు రోజులపాటు భారీ, అతి భారీ వర్షాలు కురిసే అవకాశమున్నదని సూచించారు.
పిడుగుపాటు.. ముగ్గురు కూలీలు మృతి
వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం సూగూరులో పొలం పనులకు వెళ్లిన మహిళలపై పిడుగు పడి ముగ్గురు మృతిచెందగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. వరి పొలంలో కలుపు తీస్తుండగా ఒకసారిగా పిడుగు పడి కుమ్మరి లక్ష్మి మృత్యువాతపడింది. ఎద్ల యాదమ్మ కూలీ పనులకు వెళ్లి ఇంటికి వస్తుండగా మార్గం మధ్యలో పిడుగుపడటంతో ఆమె మరణించారు.
పలు ప్రాంతాల్లో 10 సెం.మీపైగా..
సీజన్‌లో మొదటిసారి పలు జిల్లాల్లో 10 సెం.మీపైగా వర్షపాతం నమోదైనట్టు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తిలో 12.36 సెం.మీ, పెద్దవంగరలో 11.86 సెం.మీ, మరిపెడలో 11.41 సెం.మీ, నెల్లికోడూరులో 10.83 సెం.మీ, చిన్నగూడురులో 10.34 సెం.మీ, మధిరలో 11.72 సెం.మీ, ముదిగొండలో 11.61 సెం.మీ వర్షపాతం నమోదైంది.

# ఖైరతాబాద్ బడా గణేష్ నిమజ్జనానికి సర్వం సిద్ధం

మధ్యాహ్నం 12 గంటలలోపే నిమజ్జనం పూర్తి చేసేలా పకడ్బందీ ప్రణాళిక
ట్రాఫిక్ ఆంక్షలు, ప్రత్యామ్నాయ మార్గాల ప్రకటన
హుస్సేన్‌సాగర్ తీరాన ప్రత్యేక క్రేన్లు, అప్‌గ్రేడ్ చేసిన ప్లాట్‌ఫారమ్‌లు
ఒకే రోజులో నిమజ్జనాలు ముగించేలా యంత్రాంగం కసరత్తు
సెప్టెంబర్ 25న ఉదయం 6 గంటలకు శోభాయాత్ర ప్రారంభం
తొమ్మిది రోజులపాటు లక్షలాది మంది భక్తులతో ఖైరతాబాద్‌లో సందడి
విగ్రహం తరలింపులో భాగంగా షెడ్లు, బారికేడ్ల తొలగింపు
ఖైరతాబాద్, ట్యాంక్‌బండ్, నెక్లెస్ రోడ్డులో ట్రాఫిక్ ఆంక్షలు
సీసీ కెమెరాలతో నిఘా.. కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి పర్యవేక్షణ
సున్నిత ప్రాంతాల్లో ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు
భక్తులు పోలీసుల సూచనలు పాటించి సహకరించాలని అధికారుల విజ్ఞప్తి



హైదరాబాద్,
భాగ్యనగరంలో వినాయక నిమజ్జనోత్సవాలు అత్యంత వైభవంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముగింపు దశకు చేరుకున్నాయి. నగరంలోనే ప్రధాన ఆకర్షణగా నిలిచిన ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. సెప్టెంబర్ 25న అనంత చతుర్దశి సందర్భంగా ఈ మహా ప్రతిమను హుస్సేన్ సాగర్‌లో నిమజ్జనం చేయనున్నారు. దాదాపు తొమ్మిది రోజుల పాటు లక్షలాది మంది భక్తులతో కిటకిటలాడిన ఖైరతాబాద్ బడా గణేష్ దర్శనాలు గడువు ముగియడంతో అధికారికంగా ముగిశాయి. విగ్రహాన్ని హుస్సేన్ సాగర్‌కు తరలించే ప్రక్రియలో భాగంగా ముందురోజే అవసరమైన షెడ్లు, బారికేడ్ల తొలగింపు వంటి పనులను అధికారులు వేగవంతం చేశారు. భక్తుల రద్దీ నియంత్రణకు, శోభాయాత్ర సజావుగా సాగేందుకు ఉత్సవ కమిటీ మరియు ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయి. శోభాయాత్ర మరియు సమయపాలనకు పిలుపునిస్తూ సెప్టెంబర్ 25న ఉదయం 6 గంటలకే ఖైరతాబాద్ మహాగణపతి శోభాయాత్రను ప్రారంభించాలని నిర్ణయించుకున్నారు. గత సంవత్సరాల అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, మధ్యాహ్నం 12 గంటలలోపు విగ్రహాన్ని హుస్సేన్ సాగర్ వద్దకు చేర్చి నిమజ్జన ప్రక్రియను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. దీనివల్ల నగరంలో ట్రాఫిక్ జామ్ సమస్యలు తలెత్తకుండా నివారించవచ్చని భావిస్తున్నారు. భారీ పోలీసు బందోబస్తు --- భద్రతా చర్యలలో భాగంగా నిమజ్జన వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు అత్యంత కఠినమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. నగరవ్యాప్తంగా భారీగా పోలీసు బలగాలను మోహరిస్తున్నట్లు పోలీసు అధికారులు వెల్లడించారు. సున్నితమైన ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. శోభాయాత్ర సాగే ప్రధాన మార్గాల్లో సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ, కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారు. ట్రాఫిక్ ఆంక్షలు మరియు మళ్లింపులు: సెప్టెంబర్ 25న నిమజ్జన శోభాయాత్ర నేపథ్యంలో హైదరాబాద్‌లోని ప్రధాన మార్గాల్లో భారీగా ట్రాఫిక్ ఆంక్షలు, మళ్లింపులు అమల్లోకి రానున్నాయి. ఖైరతాబాద్, ట్యాంక్ బండ్, నెక్లెస్ రోడ్డు, లక్డీకాపూల్ పరిసర ప్రాంతాల్లో సాధారణ వాహనాల రాకపోకలను నిలిపివేసి, ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా మళ్లిస్తారు. ప్రజలు పోలీసుల సూచనలను పాటించి సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. ముగింపు: హైదరాబాద్ సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలిచే ఖైరతాబాద్ గణేష్ నిమజ్జనోత్సవం ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసేందుకు ప్రభుత్వం, జీహెచ్ఎంసీ, వాటర్ బోర్డు మరియు పోలీసు యంత్రాంగం సంయుక్తంగా శ్రమిస్తున్నాయి. భక్తులు ఎలాంటి వదంతులను నమ్మకుండా, నియమ నిబంధనలకు లోబడి పండుగను ఆనందంగా ముగించాలని కోరడమైనది.

# అఫ్గానిస్థాన్‌పై మరోసారి విరుచుకు పడ్డ పాక్

-10 ప్రాంతాలపై వైమానిక, డ్రోన్ దాడులు
-అఫ్గాన్ నుంచి డ్రోన్లు చొరబడటానికి ప్రతీకారంగానే దాడులని పాక్ వెల్లడి
-డ్రోన్లను ప్రయోగించే, నిల్వ చేసే ప్రాంతాలే లక్ష్యంగా చేసుకున్నట్లు ప్రకటన
-ఎనిమిది డ్రోన్లను కూల్చివేసినట్లు పాక్ భద్రతా వర్గాల వెల్లడి
-దాడులు స్వీయ రక్షణ హక్కులో భాగమని పాక్ వాదన
-సెప్టెంబర్ 21న పక్తికా, కునార్‌లోనూ వైమానిక దాడులు
-తాజా దాడులతో పాక్-అఫ్గాన్ సరిహద్దుల్లో మళ్లీ ఉద్రిక్తత
-తాజా దాడుల్లో నలుగురు పౌరులు మృతి చెందినట్లు అఫ్గాన్ వర్గాల వెల్లడి
-పాక్ చర్యలను ఖండించిన అఫ్గాన్.. తగిన ప్రతిస్పందన ఇస్తామని హెచ్చరిక




పెషావర్ :
పాకిస్తాన్-అఫ్గానిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు మరోసారి తీవ్రరూపం దాల్చాయి. అఫ్గానిస్థాన్ నుంచి తమ భూభాగంలోకి డ్రోన్లు ప్రవేశించాయని ఆరోపించిన పాకిస్తాన్, తాజాగా ఆ దేశంలోని 10 ప్రాంతాలపై వైమానిక, డ్రోన్ దాడులు నిర్వహించినట్లు ప్రకటించింది. గురువారం తెల్లవారుజామున ఈ దాడులు చేపట్టినట్లు పాక్ సమాచార మంత్రి అత్తావుల్లా తరార్ వెల్లడించారు.
డ్రోన్ దాడికి ప్రతీకారంగానే
పాకిస్తాన్ ప్రకారం, బుధవారం అఫ్గాన్ భూభాగం నుంచి డ్రోన్లు తమ గగనతలంలోకి ప్రవేశించాయి. దీనికి ప్రతిస్పందనగా అఫ్గానిస్థాన్లో డ్రోన్లు ప్రయోగించేందుకు, వాటిని నిల్వ చేసేందుకు ఉపయోగిస్తున్నట్లు ఆరోపిస్తున్న 10 ప్రాంతాలపై దాడులు చేశారు. పాకిస్తాన్ సమాచార మంత్రి అత్తావుల్లా తరార్ ఈ దాడులను తమ దేశానికి ఉన్న స్వీయ రక్షణ హక్కులో భాగంగా అభివర్ణించారు. లక్ష్యాలు పూర్తిగా సైనికపరమైనవని, ఇటీవల తమపై జరిగిన డ్రోన్ దాడులతో నేరుగా సంబంధం ఉన్న ప్రాంతాలనే ఎంచుకున్నామని చెప్పారు. దాడులు పరిమితంగా, కచ్చితత్వంతో నిర్వహించినట్లు పాక్ వాదిస్తోంది.
8 డ్రోన్లను కూల్చివేశామన్న పాక్
తాజా వైమానిక దాడులకు ముందు, అఫ్గానిస్థాన్ నుంచి వచ్చిన ఎనిమిది డ్రోన్లను కూల్చివేసినట్లు పాకిస్తాన్ భద్రతా వర్గాలు తెలిపాయి. వాటిలో నాలుగు తోర్ఖామ్ సరిహద్దు ప్రాంతంలో, మరో నాలుగు కోహాట్ సమీపంలో కూల్చినట్లు పేర్కొన్నాయి. ఆ డ్రోన్లు పౌర ప్రాంతాలను లక్ష్యంగా చేసుకునే ప్రయత్నంలో భాగమని పాక్ భద్రతా వర్గాలు ఆరోపించాయి. అయితే అఫ్గాన్ అధికారులు ఈ ఆరోపణలను అంగీకరించలేదు. ఇంతవరకు కాబుల్ నుంచి ఎలాంటి స్పందన రాలేదు. ఈ పరస్పర ఆరోపణల నేపథ్యంలో సరిహద్దు ప్రాంతాల్లో దాడులు, ప్రతిదాడులు పెరుగుతున్నాయి.
కొద్ది రోజుల క్రితమే దాడులు
తాజా దాడులకు కొద్ది రోజుల ముందే, సెప్టెంబర్ 21న పాకిస్తాన్ అఫ్గానిస్థాన్లో పక్తికా, కునార్ ప్రాంతాల్లో వైమానిక దాడులు నిర్వహించింది. పాకిస్తాన్ ప్రకారం, ఈ దాడుల్లో 28 మంది ఉగ్రవాదులు, ఆత్మాహుతి దాడులకు పాల్పడే వ్యక్తులు హతమయ్యారు. అయితే అఫ్గాన్ తాలిబన్ అధికారులు, ఐరాస మాత్రం ఈ దాడుల్లో ముగ్గురు పౌరులు మరణించినట్లు ధృవీకరించాయి. అఫ్గాన్ ప్రభుత్వం పాకిస్తాన్ చర్యను తీవ్రంగా ఖండించింది. కునార్లో ఓ మహిళ, ఇద్దరు పురుషులు మరణించగా.. మరో నలుగురు గాయపడ్డారని అఫ్గాన్ ప్రతినిధి జబీహుల్లా ముజాహిద్ తెలిపారు. పక్తికాలో ఓ ఇల్లు, స్థానిక దుకాణం దెబ్బతిన్నాయని ఆరోపించారు.
సరిహద్దు ఘర్షణలపై ఐరాస ఆందోళన
పాకిస్తాన్-అఫ్గానిస్థాన్ సరిహద్దు ఘర్షణల్లో పౌరులు తీవ్రంగా నష్టపోతున్నారని ఐక్యరాజ్యసమితి గణాంకాలు వెల్లడిస్తున్నాయి. 2026 ఏప్రిల్ నుంచి జూన్ మధ్య అఫ్గానిస్థాన్ సరిహద్దు సంబంధిత సాయుధ హింస కారణంగా 399 మంది పౌరులు మృతి లేదా గాయాలకు గురైనట్లు యుఎన్ఎఎంఏపి నమోదు చేసింది. వీరిలో 57 మంది మరణించగా, 342 మంది గాయపడ్డారు. బాధితుల్లో 40 మంది మహిళలు, 112 మంది చిన్నారూ ఉన్నారు. ఈ కాలంలో పౌరులకు జరిగిన నష్టానికి వైమానిక దాడులు, భూతల ఘర్షణలే ప్రధాన కారణాలని యుఎన్ఎఎంఏపి పేర్కొంది. ముఖ్యంగా పక్తికా, కునార్, పక్తియా ప్రాంతాల్లో వైమానిక దాడుల కారణంగా పౌర నష్టం నమోదైనట్లు తెలిపింది. అంతకుముందు జూన్ 28న పక్తియా, పక్తికా, కునార్ ప్రావిన్సుల్లో జరిగిన వైమానిక దాడుల్లో కనీసం 28 మంది పౌరులు మరణించగా, మరో 49 మంది గాయపడ్డారని తెలిపింది.

# ఎమ్మెల్యే పదవికి దానం అనర్హుడే

(మొదటి తరువాయి)

సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. హైకోర్టు తీర్పు చట్టాన్ని సరైన రీతిలో అర్థం చేసుకుని ఇచ్చిందని పేర్కొంది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జయమాల్య బాగ్చి, జస్టిస్ వి. మోహనలాల్‌తో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించింది. విచారణ సందర్భంగా జస్టిస్ జయమాల్య బాగ్చి సరదాగా వ్యాఖ్యానిస్తూ.. 2023లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలిచిన దానం నాగేందర్, 2024 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన విషయాన్ని ప్రస్తావించారు. "మీకు ఎమ్మెల్యేగా ఒక ఫిక్స్డ్ డిపాజిట్ ఉంది. ఎంపీగా షేర్ మార్కెట్‌లో ప్రయత్నించారు. ఇప్పుడు ఆ ఫిక్స్డ్ డిపాజిట్‌ను కూడా కోల్పోయారు" అని వ్యాఖ్యానించారు. అయితే దానం నాగేందర్ తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి వాదనలు వినిపించారు. పార్టీ సభ్యత్వాన్ని వదులుకున్న సభ్యుడి చర్యను పార్టీ క్షమించే అవకాశం పదో షెడ్యూల్‌లో ఉందని ఆయన వాదించారు. పదో షెడ్యూల్‌లోని పేరా 2(1)(బి)ని ప్రస్తావించిన రోహత్గి.. పార్టీ ఆదేశాలకు (విప్) విరుద్ధంగా ఓటు వేసిన సభ్యుడి చర్యను పార్టీ క్షమించే అవకాశం ఉందని తెలిపారు. అయితే ధర్మాసనం ఈ వాదనను తోసిపుచ్చింది. పేరా 2(1)(బి) నిబంధన కేవలం పార్టీ విప్‌కు వ్యతిరేకంగా ఓటు వేయడం వంటి అంశాలకు మాత్రమే వర్తిస్తుందని, పార్టీ సభ్యత్వాన్ని వదులుకోవడానికి సంబంధించిన పేరా 2(1)(ఎ)కు అది వర్తించదని స్పష్టం చేసింది. ఈ సందర్భంగా జస్టిస్ బాగ్చి మరోసారి సరదాగా వ్యాఖ్యానిస్తూ.. "మీ కేసు 'ఆయా రామ్, గయా రామ్, ఫిర్ ఆయా రామ్' లాంటిదా?" అని ప్రశ్నించారు. అయితే బీఆర్ఎస్ తరఫు న్యాయవాది దానం నాగేందర్ చర్యను పార్టీ క్షమించలేదని స్పష్టం చేశారు. అంతేకాకుండా దానం నాగేందర్‌పై అనర్హత పిటిషన్‌ను దాఖలు చేసింది కూడా బీఆర్ఎస్ సభ్యుడేనని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. వాదనలు విన్న ధర్మాసనం.. తెలంగాణ హైకోర్టు తీర్పులో జోక్యం చేసుకోవడానికి ఎలాంటి కారణం లేదని స్పష్టం చేస్తూ దానం నాగేందర్ పిటిషన్‌ను కొట్టివేసింది. 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో దానం నాగేందర్ ఖైరతాబాద్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచారు. ఆ తర్వాత ఆయన కాంగ్రెస్‌లో చేరారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా కొనసాగుతూనే కాంగ్రెస్ అభ్యర్థిగా లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయడం పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కింద అనర్హతకు దారితీస్తుందని తెలంగాణ హైకోర్టు తేల్చింది. తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్లను తిరస్కరించిన నిర్ణయాన్ని హైకోర్టు డివిజన్ బెంచ్ పక్కనబెట్టింది. చీఫ్ జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్, జస్టిస్ జీఎం మొహియుద్దీన్‌తో కూడిన డివిజన్ బెంచ్ దానం నాగేందర్ అనర్హతకు గురైనట్లు పేర్కొంది. దీంతో ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం ఖాళీ అయినట్లు పరిగణించి తాజాగా ఎన్నికకు మార్గం సుగమం అవుతుందని తెలిపింది. 2024 ఏప్రిల్ 23న సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా దానం నాగేందర్ పోటీ చేసిన తేదీ నుంచే ఆయన అనర్హత అమల్లోకి వస్తుందని హైకోర్టు తన తీర్పులో పేర్కొంది.

# జ్ఞానేష్ కుమార్ దేశద్రోహి?

- సీఈసీ జ్ఞానేష్ కుమార్ పై రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు
- భారత ఎన్నికలు రిగ్గింగ్ అవుతున్నాయని రాహుల్ ఆగ్రహం



న్యూఢిల్లీ
ఎన్నికల సంఘం విధివిధానాలపై గత 10 నెలల్లో ఇద్దరు కమిషనర్లు 14 సార్లు తీవ్ర అభ్యంతరాలు లేవనెత్తారని ఇండియన్ ఎక్స్‌ప్రెస్ నివేదిక వెలువడంతో రాజకీయ దుమారం చెలరేగింది. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ఈ విషయంపై గురువారం మీడియా సమావేశం నిర్వహించారు. సీఈసీ జ్ఞానేష్ కుమార్ ను దేశద్రోహిగా అభివర్ణిస్తూ.. ఆయన రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.
ఓట్ల చోరీతో ప్రజాస్వామ్యం బలహీనమవుతోందని, నియంతృత్వం ఉన్న చోట అధికార వ్యతిరేకత ఉండదని, దేశ రాజ్యాంగం నాశనం అవుతోందని రాహుల్ గాంధీ ఆరోపించారు. తాను ఊరికే ఆరోపణలు చేయడం లేదని, సాక్ష్యాధారాలతో నిరూపించానని ఆయన అన్నారు. ఎన్నికల్లో 100 శాతం అక్రమాలు జరిగాయని ఆరోపించారు. జ్ఞానేష్ కుమార్ కుట్రదారుల్లో అగ్రస్థానంలో ఉన్నారని, ఇద్దరు ఎన్నికల కమిషనర్లు కూడా ఆయనపై ప్రశ్నలు లేవనెత్తున్నారని, ఇప్పుడు తాను కూడా లేవనెత్తుతున్నానని వ్యాఖ్యానించారు. సీఈసీ జ్ఞానేష్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని, ఆయన దేశానికి విరుద్ధంగా పనిచేశారని, మా వద్ద దీనికి సంబంధించిన సమాచారం ఉందని, ఫలితాలు త్వరలోనే వెలువడుతాయని అన్నారు. రాబోయే ఆరు నెలల్లో మరింత స్పష్టంగా వివరాలు తెలుస్తాయని అన్నారు.

vaartha sandhya
వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు
vaarthasadhya@gmail.com
epaper.vaarthasadhya.com

# సత్యనారాయణరావుకు ఎంపీ వద్దిరాజు నివాళి

**-కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి**



**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య)సెప్టెంబర్ 24. :**
కేసముద్రం మండలం వెంకటగిరి మాజీ సర్పంచ్, సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షులు మాదారపు సత్యనారాయణ ఈనెల 16వతేదీన మృతి చెందారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర తన పెద్దన్న కిషన్, సన్నిహితులు వేం రాంచంద్రారెడ్డి తదితరులతో కలిసి స్వర్గీయ సత్యనారాయణ రావు చిత్రపటానికి పూలుజల్లి ఘనంగా నివాళులర్పించి,ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.దివంగత నేత సత్యనారాయణ రావు కుమారులు ప్రవీణ్, నవీన్,వారి కుటుంబ సభ్యులు,వియ్యంకుడు, సింగిల్ విండో ఛైర్మన్ మర్రి రంగారావు తదితరులను ఎంపీ వద్దిరాజు పరామర్శించి తీవ్ర సంతాపం తెలిపారు, ప్రగాఢ సానుభూతి వ్యక్తంచేశారు.

# శారదా నెరెల్లకు డాక్టర్ పోలిపాక జీవన్‌జ్యోతి శుభాకాంక్షలు



**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య)సెప్టెంబర్ 24.**
తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా నేడు ప్రమాణ స్వీకారం చేసిన శారదా నెరెల్లను టీపీసీసీ ఎస్సీ విభాగం ప్రధాన కార్యదర్శి డాక్టర్ పోలిపాక జీవన్‌జ్యోతి కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. బుద్ధ భవన్‌లోని శారదా నెరెల్ల ఛాంబర్‌లో ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. మహిళల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు మరింత కృషి చేస్తూ, మహిళలకు మెరుగైన సేవలు అందించాలని జీవన్‌జ్యోతి ఆకాంక్షించారు. అదే విధంగా ప్రభుత్వానికి అనుసంధానంగా మహిళా సంక్షేమం, సాధికారత కోసం సమర్థవంతంగా పనిచేయాలని శుభాకాంక్షలు తెలిపారు. మహిళల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ తన బాధ్యతలను విజయవంతంగా నిర్వహించాలని డాక్టర్ పోలిపాక జీవన్‌జ్యోతి ఆకాంక్షించారు.

# ఘనంగా కూకట్ పల్లి ప్రకాష్ నగర్ గణపతి నిమజ్జనం...

**-నిమర్జనానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కూకట్‌పల్లి డి ఐ శేఖర్ రెడ్డి....**



**వార్త సంధ్య కూకట్‌పల్లి:**
కూకట్‌పల్లి ప్రకాష్ నగర్ లో విజ్ఞరాజా వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఆధ్వర్యంలో వెలసిన బొజ్జ గణపయ్యను తొమ్మిది రోజులు నవరాత్రి పూజలు చేసి పదవరోజు రాత్రి ఘనంగా కూకట్‌పల్లి ఐడియల్ చెరువులో నిమజ్జనం చేశారు... బ్యాండు మేళాలతో డప్పులతో ఊరేగింపు బ్రహ్మాండంగా సాగిందని కమిటీ సభ్యులు తెలిపారు... ఈ కార్యక్రమంలో పాల్గొన్న చేగురి మహేందర్, నా రన్ రాజు, నరేందర్, శేఖర్, శ్యామ్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ డివిజన్ మాజీ అధ్యక్షుడు మేకల రమేష్, బొట్టు రాజు, బచ్చల రవి, యువరాజ్, శివ తదితరులు పాల్గొన్నారు....

# రాయల్ కలెక్షన్ మెన్స్ వేర్ షాపు ప్రారంభించిన దుద్దిళ్ల శ్రీను బాబు

**రామగిరి, సెప్టెంబర్ 24,(వార్త సంధ్య )**



ఎఫ్ సీ ఐ ఎక్స్ రోడ్ – ఎన్ టి పి సి లో కమాన్ పూర్ గ్రామ వాస్తవ్యులు కొండపర్తి వీనిత్ నూతనంగా ఏర్పాటు చేసిన “రాయల్ కలెక్షన్ మెన్స్ వేర్”లి షాప్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు హాజరై రిబ్బన్ కట్ చేసి షాప్ ను లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,షాప్ నిర్వాహకులు కొండపర్తి వీనిత్ కి హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు. వ్యాపారం దినదినాభివృద్ధి చెందుతూ మంచి పేరు ప్రతిష్టలు సంపాదించాలని, వినియోగదారులకు నాణ్యమైన,ట్రెండీ వస్త్రాలను అందుబాటు ధరల్లో అందిస్తూ విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,వ్యాపారస్తులు,మిత్రులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భీక్యా తండాలో ఘనంగా ఉట్టి కొట్టే కార్యక్రమం

**20 ఏళ్లుగా కొనసాగుతున్న ఆనవాయితీ.. యువకుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా వేడుక**



**సింగరేణి ప్రతినిధి , సెప్టెంబర్ 24 (వార్త సంధ్య):**
కారేపల్లి మండలంలోని భీక్యా తండాలో గత 20 ఏళ్లుగా కొనసాగుతున్న ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని గ్రామ యువకులు, గ్రామస్తులు గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాది వినాయక నవరాత్రుల్లో భాగంగా గణేష్ నిమజ్జనానికి ముందు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. సుమారు మూడు గంటల పాటు సాగిన ఉట్టి కొట్టే కార్యక్రమంతో గ్రామంలో సందడి నెలకొంది. తొమ్మిది రోజులపాటు గ్రామంలో వినాయక మండపం వద్ద ప్రత్యేక పూజలు, భక్తి కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం చివరి రోజు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఉట్టి కొట్టే కార్యక్రమంలో గ్రామ యువకులు ఉత్సాహంగా పాల్గొనగా, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకను తిలకించారు. ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని గిరిజన నాయకులు, మాజీ మండల ప్రధాన కార్యదర్శి అజ్మీరా వీరన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భీక్యా తండాలో ప్రతి ఏడాది వినాయక చవితి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. గత రెండు దశాబ్దాలుగా ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని గ్రామ యువకులు, గ్రామస్తులు ఐక్యంగా నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. మండలంలో మరెక్కడా లేని విధంగా భీక్యా తండాలో ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ప్రత్యేకంగా



నిర్వహిస్తున్నామని, గ్రామ యువకులంతా ఒకే తాటిపై నిలిచి కార్యక్రమాలను విజయవంతం చేస్తున్నారని అన్నారు. గణేష్ నిమజ్జనం రోజున చిన్నారులు, యువకులు, గ్రామస్తులు కలిసి నృత్యాలతో సందడి చేస్తూ వినాయకుడిని నిమజ్జనం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ భూక్యా రాజేష్, వాంకుడోత్ బావుసింగ్, రాంకీ, నందియా, లచ్చు నాయక్, కిషోర్, రామకృష్ణ, కిరణ్, రమేష్, చంటి, వంశీ, దేవిలాల్, తరుణ్, పండు, సాయి, రాఘవేంద్ర, రామ్ చరణ్, జగన్, పవన్, మెట్టు, సురేందర్, సురేష్, హోంబ, ధరావత్ కిరణ్, చిట్టి, అరవింద్, అఖిల్, గణేష్, సంతోష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# దేవుడే ప్రకృతి.. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



**దుబ్బాక ప్రతినిధి (వార్త సంధ్య )సెప్టెంబర్ 24**
పర్యావరణ పరిరక్షణతోనే మానవాళి మనుగడ సాధ్యమవుతుందని ప్రముఖ బ్యాడ్మింటన్ కోచ్ లక్ష్మణ్, ఆయన సతీమణి నేహా అన్నారు. వినాయక నవరాత్రుల సందర్భంగా సైనిక్‌పురిలోని తమ కార్యాలయంలో బ్యాడ్మింటన్ ట్రైనీ విద్యార్థులతో కలిసి మట్టి గణపతిని ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ దేవుడు, ప్రకృతి రెండూ ఒకటేనని, ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. గణపతి నిమజ్జనాన్ని విగ్రహం ప్రతిష్ఠించిన ప్రదేశంలోనే నిర్వహించామని తెలిపారు. మట్టి గణపతి సహజంగా కరిగి మట్టిలోనే కలిసిపోతుందని, దీనివల్ల పర్యావరణానికి ఎలాంటి ముప్పు ఉండదన్నారు. రానున్న రోజుల్లో ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను ప్రతిష్ఠించేలా అవగాహన కల్పించాలని కోరారు. వచ్చే వినాయక నవరాత్రుల సందర్భంగా తానే స్వయంగా మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో బ్యాడ్మింటన్ ట్రైనీలు, అకాడమీ చైర్మన్ లక్ష్మణ్ చారి తదితరులు పాల్గొన్నారు.

# సేవా సిబ్బందికి ప్రత్యేక పూజలు.. అన్నప్రసాద వితరణ



**దుబ్బాక ప్రతినిధి (వార్త సంధ్య )సెప్టెంబర్ 24**



కత్తి కార్తిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహిస్తున్న శ్రీ సిద్ధి వినాయక స్వామి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా 11వ రోజు దుబ్బాకలోని 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, దుబ్బాక, మిరుదొడ్డి, భూంపల్లి మండలాలకు చెందిన ఆశా వర్కర్లను ప్రత్యేకంగా ఆహ్వానించారు. ప్రజలకు నిరంతరం సేవలందిస్తున్న వారి సేవలను గౌరవిస్తూ శ్రీ సిద్ధి వినాయక స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బంది, ఆశా వర్కర్లు, వారి కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ స్వామివారిని ప్రార్థించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. కార్యక్రమంలో సిబ్బంది, ఆశా వర్కర్లు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.

# 27న చలో యాదగిరిగుట్ట పోస్టర్ ఆవిష్కరణ

**ఉద్యమకారులను గుర్తించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేకే కమిటీ పట్ల హర్షం వ్యక్తం చేస్తు యాదాద్రి భవనగిరి జిల్లా యాదగిరిగుట్టలో ఈనెల 27న ఏర్పాటు చేసిన కృతజ్ఞత సభ వాల్ పోస్టర్లను బుధవారం మిర్యాలగూడలోనీ అమరవీరుల స్థూపం వద్ద ఆవిష్కరించారు.**



**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య)సెప్టెంబర్ 24.**
ఈ సందర్భంగా ఉద్యమకారుల ఫోరం నాయకులు,సామాజిక వేత్త డాక్టర్ జాడి రాజు,మారం శ్రీనివాస్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఉద్యమించిన ఉద్యమకారులను గుర్తించేందుకు కమిటీ ఏర్పాటు చేసి తగిన చర్యలు తీసుకోవడం హర్షణీయమని చెప్పారు.కమిటీ తక్షణం రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో పర్యటించి ఉద్యమకారులను గుర్తించి న్యాయం చేయాలని కోరారు.ఉద్యమ సమయంలో ప్రాణాలు అర్పించిన వారికి,గాయపడిన వారికి,ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన వారికి ప్రభుత్వం గుర్తించి న్యాయం చేయాలని కోరారు.కృతజ్ఞత సభకు ఉద్యమకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం నాయకులు మాలోతు దశరథ్ నాయక్, బీసీ జేఏసీ పట్టణ కన్వీనర్ బంటు వెంకటేశ్వర్లు, ఎర్రబెల్లి దుర్గయ్య, ఆర్టిసి జేఏసీ నేతలు ఇక్బాల్,పాండు రంగయ్య, దాసరాజు జయరాజు,కుమ్మరికుంట్ల సుధాకర్,మహమూద్, నక్క నాగరాజు తాడురి సైదులు,ఖమ్మంపాడు సైదులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోంది



**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య)సెప్టెంబర్ 24.**
నాసిరకం బొగ్గు సరఫరా కారణంగా రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ సరఫరాపై ప్రభావం పడుతోందని, సింగరేణి సంస్థకు కాంగ్రెస్ ప్రభుత్వం భారీగా బకాయిలు చెల్లించాల్సి ఉందని వారు పేర్కొన్నారు. సింగరేణి కార్మికులకు చెందాల్సిన నిధుల చెల్లింపులపై కూడా సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ గౌరవ ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులతో కలిసి నాంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ సిహెచ్‌ఆనంద్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. సింగరేణి సంస్థ పరిరక్షణ, కార్మికుల సంక్షేమం కోసం బీఆర్ఎస్ పార్టీ తరఫున నిరంతరం పోరాడుతామని నాయకులు తెలిపారు.

vaartha sandhya
వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు
vaarthasadhya@gmail.com
epaper.vaarthasadhya.com

# ఉద్యోగ విరమణ పొందనున్న జి.ఎం కు ఆత్మీయ సన్మానం



**రామగిరి,సెప్టెంబర్ 24,(వార్త సంధ్య ) :**
గురువారం జి.ఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో భాగంగా ఈ నెలాఖరున ఉద్యోగ విరమణ పొందనున్న కార్పొరేట్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్ జనరల్ మేనేజర్ ఎ.మనోహర్ – సవిత దంపతులను రామగుండం–3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ – తిరుమల దంపతులు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు – వెంకట లక్ష్మి దంపతులు, ఏరియాలోని వివిధ గనుల, విభాగాధిపతులతో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎ.మనోహర్ సింగరేణి సంస్థలో 38 సంవత్సరాల పాటు వివిధ ఏరియాలలో, వివిధ గనులు, విభాగాలలో, వివిధ హోదాలలో విధేయతతో, అంకితభావంతో అందించిన సేవలు అందరికీ ఆదర్శమన్నారు.పలు సంస్కరణలు చేపట్టి ఉన్నతాధికారుల మన్ననలు పొందారన్నారు.ఉద్యోగ విరమణ అనంతరం వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటుజిఎం యం.రామ్మోహన్, అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్, ఏరియా ఇంజినీర్లు ఎ.ఉదయ భాస్కర్, ప్రాజెక్ట్ ఆఫీసర్లు ప్రవీణ్ వి ఫ్యాటింగ్, జె. రాజశేఖర్, విభాగాధిపతులు బి.టి.మురళీ కృష్ణ, సి.జె.సురేఖ, బి.సుదర్శనం, రవి కుమార్, జి.లక్ష్మీనారాయణ, అప్సర్ పాషా, కళ్యాణ్ చక్రవర్తి, షబ్బీరుద్దీన్, రాజారవిచరణ్, ఆర్.రాజేశ్వరి, ఆసిఫ్ యాసిన్, మేనేజర్లు రావుల పాపయ్య, భరత్ కుమార్, ఇతర అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ గుడి నుండి స్మశాన వాటిక వరకు స్థంబాల ఏ ర్పాటు



**మల్లాపూర్ సెప్టెంబర్ 24,(వార్త సంధ్య ) :**
సాతారం గ్రామంలో ప్రజల సౌకర్యం, భద్రతను దృష్టిలో ఉంచుకుని పోచమ్మ గుడి నుండి శ్మశానవాటిక వరకు స్తంభాల ఏర్పాటు పనులు చేపట్టడం జరిగింది ఈ మార్గంలో రాత్రి వేళల్లో ప్రజలకు ఇబ్బందులు లేకుండా, రాకపోకలకు మరింత సౌకర్యంగా ఉండేలా స్తంభాలను ఏర్పాటు చేస్తున్నారు. గ్రామంలోని ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు సాతారం సర్పంచ్ చెక్కపల్లి కిషన్ గౌడ్ తెలిపారు.
ప్రజల అవసరమే ప్రాధాన్యతగా... గ్రామ అభివృద్ధే లక్ష్యంగా... సాతారం గ్రామం అభివృద్ధి పథంలో ముందుకు తీసుకోని వెళ్తా అని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బేతి జగన్ రెడ్డి.వార్డు సభ్యులు జెడి ముత్యం.అచ్చ చిన్న రాజన్న. ఆర్మూర్ శ్రీనివాస్.కార్యదర్శి వినోద్ .మరియు కొప్పెర నడిపి. హనుమంతు గున్నల శ్రీనివాస్. గుర్రం నరసయ్య. గడ్డం లింగారెడ్డి. మక్కల సతీష్. చెక్కపల్లి మహేష్.నేతుల అశోక్. మెడకొక్కుల వెంకటేష్ పోతర్ల రఘుపతి.సురేష్.కార్తీక్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

# యాల పాల లేని ఆర్ టీ సి బస్సులు.

**-సమయానికి రాక ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు**
**-ప్రజావాణి లో పిర్యాదు చేసిన పట్టించు కొని అధికారులు.**



**/మల్లాపూర్ సెప్టెంబర్ 24,(వార్త సంధ్య ) :**
ఖానాపూర్ టు మెట్ పల్లి ప్రతి రోజుఅత్య దికంగా ప్రయాణం చేసే రూటు.ప్రజలు వారి అవసరల రీత్యా ప్రయాణం చేస్తూ ఉంటారు సమస్య ఏమి అంటే పొద్దున సమయం చాలా మంది ఆఫీస్ లకు స్కూల్స్. లకు పాల వాళ్లు. దూర ప్రయాణం చేసే వారికీ పొద్దున్నే బస్సులు లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రయాణికులు వాపోతున్నారు.పొద్దున్నే ఓబులపూర్ నుండి ముత్యం పేట్ వరకు ప్రయాణికులు బస్సు కొరకు వేచి చూడాల్సిన పరిస్థితి.ఒక్కోసారి 2 నుండి 3 బస్సులు ఒకే సారి రావడం జరుగుతుంది. సాయంత్రం సమయం లో కుడా బస్సులు సమయానికి నడుపాలని కోరుకుంటున్నారు.ప్రజావాణి లో కుడా పిర్యాదు చేసిన పట్టించు కోవడం లేదని ప్రజలు ప్రయాణికులు వాపోతున్నారు ఖానాపూర్ నుండి మొదటి బస్సు కనీసం 6:15 బయలు దేరేలా చూడాలని ప్రయాణికులు ప్రజలు మెట్ పల్లి డిపో మేనేజర్ ని కోరుతున్నారు

# మీర్‌పేట్ యువ క్రికెటర్ అక్కి ఆశ్రిత గౌడ్‌కు అరుదైన అవకాశం

**-హైదరాబాద్ అండర్--19 మహిళల జట్టులో చోటు.. బీసీసీఐ ఆధ్వర్యంలో జరిగే టీ20 పోటీలకు ఎంపిక**
**-కఠోర సాధనతో లక్ష్యాన్ని చేరుకున్న ఆశ్రితకు అభినందనల వెల్లువ**



**మీర్‌పేట్, సెప్టెంబర్ 24, (వార్త సంధ్య ):**
మీర్‌పేట్ ప్రాంతానికి చెందిన యువ క్రికెటర్ అక్కి ఆశ్రిత గౌడ్ తన ప్రతిభతో మరో కీలక మైలురాయిని అధిగమించింది. అండర్--19 మహిళల క్రికెట్‌లో ప్రతిభ కనబరిచి హైదరాబాద్ అండర్--19 మహిళల క్రికెట్ జట్టుకు ఎంపికైంది. భారత క్రికెట్ నియంత్రణ మండలి ఆధ్వర్యంలో నిర్వహించే అండర్--19 మహిళల టీ20 పోటీలకు హైదరాబాద్ జట్టులో చోటు దక్కించుకోవడం పట్ల కుటుంబ సభ్యులు, కోచ్‌లు, సహచర క్రీడాకారులు, క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.
చిన్ననాటి నుంచే క్రికెట్‌పై ఆసక్తి పెంచుకున్న ఆశ్రిత గౌడ్ ఆటపై ఉన్న మక్కువను లక్ష్యంగా మార్చుకుని నిరంతరం సాధన కొనసాగించింది. చదువుతో పాటు క్రికెట్‌కు సమయం కేటాయిస్తూ, శిక్షణలో క్రమశిక్షణ పాటిస్తూ తన ఆటతీరును మెరుగుపరుచుకుంది. స్థానిక స్థాయిలో జరిగిన వివిధ పోటీల్లో పాల్గొంటూ అనుభవాన్ని పెంచుకున్న ఆమె, తన ప్రతిభను క్రమంగా ఉన్నత స్థాయికి తీసుకెళ్లింది. పట్టుదల, క్రమశిక్షణ, నిరంతర సాధనకు తోడు కోచ్‌ల మార్గదర్శకత్వం ఆశ్రిత ఎదుగుదలకు దోహదపడింది.
**కఠోర సాధనకు దక్కిన గుర్తింపు**
క్రికెట్‌లో అవకాశాలు ఒక్కరోజులో రావని, వాటి వెనుక నిరంతర సాధన, ఓర్పు, కఠోర శ్రమ ఉంటాయని ఆశ్రిత ప్రయాణం చాటిచెబుతోంది. శిక్షణ సమయంలో ఎదురైన సవాళ్లను అధిగమిస్తూ, తనలోని లోపాలను సరిదిద్దుకుంటూ ముందుకు సాగిన ఆశ్రితకు ఇప్పుడు హైదరాబాద్ అండర్--19 జట్టులో చోటు దక్కడం ఆమె ప్రతిభకు లభించిన గుర్తింపుగా క్రీడా వర్గాలు భావిస్తున్నాయి.
బీసీసీఐ ఆధ్వర్యంలో జరిగే అండర్--19 మహిళల టీ20 పోటీల్లో హైదరాబాద్ జట్టుకు ప్రాతినిధ్యం వహించే అవకాశం లభించడం ఆశ్రిత కెరీర్‌లో ముఖ్యమైన మలుపుగా నిలవనుంది. ఈ స్థాయి పోటీల ద్వారా రాష్ట్ర, జాతీయ స్థాయిలో తమ ప్రతిభను చాటుకునే అవకాశం యువ క్రీడాకారిణులకు లభిస్తుంది. దీంతో ఆశ్రిత కూడా భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని క్రీడాభిమానులు ఆకాంక్షిస్తున్నారు.
**బాలికలకు స్ఫూర్తిగా ఆశ్రిత**
మహిళల క్రికెట్‌కు రోజురోజుకూ ఆదరణ పెరుగుతున్న నేపథ్యంలో మీర్‌పేట్ ప్రాంతానికి చెందిన ఓ యువ క్రీడాకారిణి హైదరాబాద్ అండర్--19 జట్టులో స్థానం సంపాదించడం స్థానికంగా ప్రత్యేకంగా నిలిచింది. ముఖ్యంగా క్రికెట్‌పై ఆసక్తి ఉన్న బాలికలకు ఆశ్రిత విజయం స్ఫూర్తిగా నిలుస్తుందని పలువురు పేర్కొంటున్నారు. తల్లిదండ్రుల ప్రోత్సాహం, కోచ్‌ల మార్గదర్శకత్వం, క్రీడాకారిణి పట్టుదల కలిస్తే బాలికలు కూడా క్రికెట్‌లో ఉన్నత శిఖరాలను అధిరోహించగలరనే నమ్మకాన్ని ఆమె ప్రయాణం కలిగిస్తోంది.
**కుటుంబ సభ్యులు, కోచ్‌ల హర్షం**
ఆశ్రిత గౌడ్ హైదరాబాద్ అండర్--19 మహిళల జట్టుకు ఎంపికైన విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. చిన్ననాటి నుంచి క్రికెట్‌పై ఆమె చూపిన ఆసక్తి, సాధన, ఆట పట్ల అంకితభావం ఇప్పుడు ఫలించిందని వారు పేర్కొన్నారు. ఆశ్రితకు శిక్షణ అందించిన కోచ్‌లు, సహచర క్రీడాకారులు కూడా ఆమెను అభినందించారు. రాబోయే పోటీల్లో మరింత మెరుగైన ప్రదర్శన చేసి హైదరాబాద్ జట్టుకు విజయాలు అందించాలని ఆకాంక్షించారు.
మీర్‌పేట్ ప్రాంతానికి చెందిన యువ క్రీడాకారిణి బీసీసీఐ ఆధ్వర్యంలోని అండర్--19 మహిళల టీ20 పోటీల్లో హైదరాబాద్ జట్టుకు ప్రాతినిధ్యం వహించనుండటంతో స్థానికంగా కూడా ఆశ్రితకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిలో మరిన్ని అవకాశాలు అందిపుచ్చుకుని భారత మహిళల క్రికెట్‌లో స్థానం సంపాదించాలనే లక్ష్యంతో ఆశ్రిత ముందుకు సాగాలని క్రీడాభిమానులు ఆకాంక్షిస్తున్నారు.

# ఆస్తుల మోసపూరిత రిజిస్ట్రేషన్ కేసులో ముగ్గురు అరెస్ట్

**-నకిలీ పత్రాలతో యజమాని పేరుతో ఇంపర్సనేషన్.. రూ.62.13 లక్షల లావాదేవీ**
**-ప్లాట్ల రిజిస్ట్రేషన్‌లో మోసం, ఫోర్జరీ.. సెల్‌ఫోన్లు, అసలు పత్రాలు స్వాధీనం**



**జవహర్ నగర్, సెప్టెంబర్ 24,(వార్త సంధ్య ) :**
మోసం, ఫోర్జరీ, వ్యక్తిత్వాన్ని తారుమారు చేయడం, మోసపూరితంగా ఆస్తుల రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన కేసులో ముగ్గురు నిందితులను జవహర్‌నగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. యల్లారెడ్డిగూడలోని కృష్ణారెడ్డి నగర్ కాలనీలో ఉన్న ప్లాట్ నంబర్లు 167, 168కు సంబంధించి ఈ మోసం జరిగినట్లు ఫిర్యాదు అందింది. ఈ వ్యవహారంపై అసలు ఆస్తి యజమాని తండ్రి డి. కిషోర్‌రావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో క్రైం నంబర్ 1336/2026ను ఈ నెల 21న నమోదు చేశారు. భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్లు 319(2), 338, 318(4), 340(2)తో పాటు 62 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.
పోలీసుల కథనం ప్రకారం.. అసలు యజమాని మానసా రావు అమెరికాలో నివసిస్తున్నారు. ఈ ఏడాది ఆగస్టు 31న ఆమె భారతదేశంలో లేనప్పటికీ, మరో మహిళను ఆమెగా చూపిస్తూ కాప్రా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో హాజరుపరిచినట్లు ఫిర్యాదులో ఆరోపించారు. నకిలీ లేదా ఫోర్జరీ చేసిన గుర్తింపు పత్రాలను ఉపయోగించి సంబంధిత ఆస్తులను ఏ–3, ఏ–4ల పేర్లకు మోసపూరితంగా రిజిస్ట్రేషన్ చేసినట్లు దర్యాప్తులో ఆరోపణలు వెలుగులోకి వచ్చినట్లు పోలీసులు తెలిపారు. దర్యాప్తులో భాగంగా అసలు టైటిల్ పత్రాలు, రిజిస్ట్రేషన్ పత్రాలు, ఇతర ఆధారాలను పోలీసులు పరిశీలించారు. ఈ క్రమంలో సెప్టెంబర్ 23న విశ్వసనీయ సమాచారం మేరకు ఏ–1 బీగూడెం అరవింద్ అలియాస్ టిల్లు, ఏ–3 దంతూరి భాస్కర్ గౌడ్, ఏ–4 ఆకుల సూరిబాబులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి మొబైల్ ఫోన్లు, ప్లాట్ నంబర్లు 167, 168కు సంబంధించిన అసలు రిజిస్ట్రేషన్, టైటిల్ పత్రాలను పంచనామా సాక్షుల సమక్షంలో స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ లావాదేవీలో మొత్తం సుమారు రూ.62.13 లక్షల విక్రయ విలువ ఉన్నట్లు దర్యాప్తులో తేలినట్లు పోలీసులు తెలిపారు. ఇప్పటివరకు జరిగిన దర్యాప్తులో అరెస్టైన నిందితుల పాత్ర ప్రాథమికంగా వెల్లడైందని, ఈ వ్యవహారంలో మరికొందరి పాత్ర కూడా బయటపడినట్లు తెలిపారు. పూర్తి నగదు లావాదేవీల వివరాలు, ఎలక్ట్రానిక్ ఆధారాలు, గుర్తింపు పత్రాలు, ఇతర నిందితుల పాత్రపై దర్యాప్తు కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కేసులో ఏ–2 సుకుమార్ రెడ్డి, ఏ–5 నజీర్, ఏ–6 అనుపమ అలియాస్ మానస, ఏ–7 శ్రవణ్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. వీరి చిరునామాలకు సంబంధించి దర్యాప్తు కొనసాగుతోంది. అరెస్టైన ముగ్గురు నిందితులను సెప్టెంబర్ 23న రాత్రి 8 గంటలకు అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. సెప్టెంబర్ 24న న్యాయస్థానం ఎదుట హాజరుపరిచి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కేసును జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ సబ్‌ఇన్‌స్పెక్టర్ సీబీ రవికుమార్ దర్యాప్తు చేస్తున్నారు. జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ పర్యవేక్షణలో దర్యాప్తు కొనసాగుతోంది.

# చేయూత పెన్షన్ల క్షేత్రస్థాయి పరిశీలన

**-ధ్రువీకరణ పత్రాలన్నీ చూపించాలి-ఎంపీడీవో చందర్**
**-దరఖాస్తుదారులు సహకరించాలి- సర్పంచ్ సంధ్య**




**కోటగిరి / సెప్టెంబర్ 24,(వార్త సంధ్య ) :**
: పోతంగల్ మండల కేంద్రంలోని సిద్ధార్థ కాలనీలో చేయూత పెన్షన్ దరఖాస్తుల పరిశీలన క్షేత్రస్థాయిలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపీడీవో చందర్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనుందని పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హత కలిగిన వృద్ధులు వితంతువులు దివ్యాంగులకు ఎలాంటి సాంకేతిక సమస్యలు లేకుండా పెన్షన్ మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. దరఖాస్తుదారుల వయస్సు ధ్రువీకరణ ఆధార్ రేషన్ కార్డు వార్షిక ఆదాయ పత్రాలను పారదర్శకంగా తనిఖీ చేస్తున్నామన్నారు. అందుకుగాను ప్రతి ఒక్క ధ్రువీకరణ పత్రాన్ని చూపించాల్సి ఉంటుందని తెలియజేశారు. అర్హులెవరూ జాబితా నుండి తప్పిపోకుండా చూడాలని నిర్ణీత గడువులోగా ఆన్‌లైన్ అప్‌లోడ్ ప్రక్రియ పూర్తి చేయాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ కల్లూరి సంధ్య మాట్లాడుతూ అవసరమైన ధ్రువపత్రాలు అన్నీ కూడా అందుబాటులో ఉంచుకోవాలన్నారు. దరఖాస్తుదారులందరూ కూడా అందుబాటులో ఉండి సహకరించాలన్నారు. దరఖాస్తుల పరిశీలన కార్యక్రమంలో పంచాయితీ సెక్రటరీ ప్రతాప్ పంచాయితీ సిబ్బంది దరఖాస్తు దారులు తదితరులు పాల్గొన్నారు.

vaartha sandhya వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు
vaarthasadhya@gmail.com epaper.vaarthasadhya.com

# సంపాదకీయం

## గురితప్పిన సర్కార్‌కు గురువులు గుర్తున్నారా?



తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఉపాధ్యాయుల పాత్ర చరిత్రలో నిలిచిపోయింది. సకల జనుల సమ్మె, పెన్‌డౌన్, సహాయ నిరాకరణ వంటి కార్యక్రమాల్లో పాల్గొని తమ ఉద్యోగాలు, కుటుంబాలు, వ్యక్తిగత జీవితాలను సైతం పణంగా పెట్టి పోరాడారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తర్వాత ఉద్యమ నాయకుడు కేసీఆర్ నాయకత్వంలో ఉద్యోగులు, ఉపాధ్యాయుల సంక్షేమానికి ప్రాధాన్యత లభించింది. 2015లో 10వ పీఆర్సీ 29 శాతం ఫిట్‌మెంట్ సిఫారసు చేయగా ప్రభుత్వం 43 శాతం ఫిట్‌మెంట్ ప్రకటించింది. 2021లో తెలంగాణ తొలి పీఆర్సీ 7.5 శాతం సిఫారసు చేయగా అదనంగా 22.5 శాతం కలిపి 30 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చింది. 'మన ఊరుమన బడి' ద్వారా ప్రభుత్వ పాఠశాలల మౌలిక వసతుల అభివృద్ధికి కూడా ప్రాధాన్యం ఇచ్చింది.

కానీ నేడు పరిస్థితి ఎలా ఉన్నది? ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నమ్మి కాంగ్రెస్‌కు ఓట్లు వేసిన ఉపాధ్యాయులు తమ సమస్యల పరిష్కారం కోసం పుస్తకాలు పట్టాల్సిన చేతులతో ప్లకార్డులు పట్టుకుని రోడ్డెక్కాల్సిన దుస్థితి ఏర్పడింది. పెండింగ్‌లో ఉన్న 6 డీఏలు విడుదల చేయకపోవడం, నూతన పీఆర్సీ అమలుపై స్పష్టత లేకపోవడం ఆందోళన కలిగిస్తున్నది. స్వయంగా ముఖ్యమంత్రే విద్యాశాఖను తన దగ్గర పెట్టుకుని అధిక ప్రాధాన్యత ఇస్తున్నానని చెప్తున్నప్పటికీ వాస్తవ పరిస్థితి అందుకు పూర్తి భిన్నంగా ఉన్నది. విద్యావ్యవస్థను గాడిలో పెట్టే అత్యంత కీలకమైన డీఈఓ పోస్టుల్లో మొత్తం 33 జిల్లాలకుగాను నలుగురు మాత్రమే రెగ్యులర్ అధికారులు ఉన్నారు. పర్యవేక్షణ కోసం ఉండాల్సిన డిప్యూటీ డీఈఓల పరిస్థితి అంతే..మండల స్థాయిలో ఎంఈవోలు కూడా పూర్తి స్థాయిలో లేకపోవడం వల్ల పర్యవేక్షణ కరువై, ప్రజలకు ప్రభుత్వ విద్యావ్యవస్థ మీద నమ్మకం సన్నగిల్లుతున్నది. గురుకులాల్లో సరిపడ సిబ్బంది లేకపోవడం వల్ల టీచర్లు వార్డెన్ బాధ్యతలు నిర్వహించాల్సిన దుస్థితి దాపురించింది. గురుకులాల్లో పనిచేసే ఉపాధ్యాయులపై అదనపు పని భారం పడి ఒత్తిడితో గుండెపోటు, దీర్ఘకాల వ్యాధుల బారిన పడుతున్నారు. గెస్ట్ ఫ్యాకల్టీ పరిస్థితి కూడా అధ్వాన్నంగా తయారయ్యింది. వారికి నెలనెలా కనీసం వేతనం కూడా సరిగ్గా ఇవ్వకపోగా గొడ్డుచాకిరి చేయిస్తున్నారు. గురుకుల సిబ్బందికి కనీసం ఉద్యోగ భద్రత కూడా లేకపోవడం దారుణం.ప్రభుత్వ ఉపాధ్యాయులకు టెట్ విషయంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం గందరగోళంగా మారింది. సబ్జెక్ట్‌తో సంబంధం లేకుండా పరీక్షలు నిర్వహిస్తూ వారిని ఒత్తిడికి గురిచేస్తున్నారు. ఉద్యోగోన్నతుల్లోనూ అన్యాయం చేయడం ఆందోళన కలిగించే అంశం. ఈ తరుణంలో ఉపాధ్యాయులు తెస్తున్న ఏకీకృత సర్వీస్ విధానం మీద ప్రభుత్వం తన వైఖరి స్పష్టం చేయాల్సిన అవసరం ఉన్నది. ఇక రిటైర్డ్ ఉపాధ్యాయుల పరిస్థితి మరింత బాధాకరం. 3035 ఏండ్లపాటు సేవలు అందించిన తర్వాత కూడా గ్రాట్యుటీ, కమ్యుటేషన్, పీఎఫ్, ఇతర రిటైర్మెంట్ బెనిఫిట్ల కోసం కార్యాలయాల చుట్టూ తిరుగాల్సి వస్తున్నది. ఇవి కేవలం ఆర్థిక ప్రయోజనాలు కావు, జీవితాంతం వారు చేసిన సేవలకు ప్రభుత్వం ఇచ్చే గౌరవం అని గ్రహించాలి. ఈ నేపథ్యంలో ఉపాధ్యాయులు, రిటైరైన వారికి పెండింగ్ బకాయిలను కాలపరిమితిలోగా విడుదల చేయాలి. ఈహెచ్ఎస్‌ను కూడా పటిష్టం చేయాలి. టీచర్లు, రిటైర్డ్ టీచర్ల వేతనాల నుంచి నెలనెలా 1.5 శాతం కట్ చేస్తున్నప్పటికీ క్యాష్‌లెస్ వైద్యం, ఆసుపత్రుల ఆమోదం, మెడికల్ బిల్లుల చెల్లింపులో సమస్యలు కొనసాగుతున్నాయి. అనారోగ్యంతో ఆసుపత్రికి వెళ్లినప్పుడు డబ్బు కోసం ఆలోచించే పరిస్థితి లేకుండా భరోసా కల్పించాలి. పాత పెన్షన్ విధానం కోసం ఉద్యోగుల్లో ఉన్న ఆందోళనను మానవీయకోణంలో పరిగణించి, వృద్ధాప్యంలో ఆర్థిక భద్రత కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలి. జీవో 317 సమస్యకు కూడా పరిష్కారం అవసరం. స్థానికత, ఉద్యోగాల కేటాయింపులు, బదిలీల కారణంగా అనేక కుటుంబాలు విడిపోయాయి. ముఖ్యంగా స్పౌజ్, పరస్పర బదిలీల వంటి మానవీయ అంశాలను పరిగణనలోకి తీసుకుని ఆయా కుటుంబాలు విడిపోకుండా పరిష్కారం చూపాలి. ఏండ్ల తరబడి ఒకే పోస్టులో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఉద్యోగోన్నతులు కల్పించాలి. ఉపాధ్యాయుడి ప్రధాన బాధ్యత అయిన బోధనకు తగిన సమయం కల్పించాలి. యాప్‌లు, సర్వేలు, డిజిటల్ రిపోర్టులు, ఇతర బోధనేతర పనుల భారాన్ని తగ్గించాలి. పుస్తకం పట్టాల్సిన గురువు ప్లకార్డు పట్టుకుని రోడ్డుపై నిలబడాల్సిన పరిస్థితి రాకూడదు. ప్రభుత్వం ఇకనైనా ఉపాధ్యాయుల సమస్యలను రాజకీయ దృక్పథంతో కాకుండా మానవీయ కోణంలో చూడాలి. గురువుకు గౌరవం ఇవ్వడమంటే భవిష్యత్ తరాలకు భరోసా ఇవ్వడమేనని గ్రహించాలి.

# ముందు చూపేది...?




ఒకవైపు ఎల్‌నినో ప్రభావం.. మరోవైపు పాలకుల వైఫల్యం... వెరసి అన్నదాత పాలిట శాపంగా పరిణమించాయి. ఎల్‌నినో ప్రభావం కేవలం తెలంగాణపైనే కాదు.. యావత్ దేశంపై కూడా ఉందనే విషయం వాస్తవమే అయినా, ఇక్కడ ప్రకృతి ప్రకోపానికి తోడు ప్రభుత్వాలకు ముందు చూపు లేకపోవటం సాగుకు కష్టాలను తెచ్చిపెట్టింది. ఉమ్మడి రాష్ట్రం నుంచి ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న అన్ని ప్రాజెక్టులను సత్వరమే పూర్తి చేసి, తెలంగాణలోని అన్ని ప్రాంతాలకు సాగునీటిని అందించాలంటూ రైతు సంఘాలు, వ్యవసాయ నిపుణులు కోరుతూ వచ్చారు. కానీ పాలకులు ఆ మాటలను పట్టించుకున్న పాపాన పోలేదు. ఫలితం ఇప్పుడు మనం అనుభవిస్తున్న కరువు, కాటకాలు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలంటూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రాన్ని కోరుతూ వచ్చింది. నేటి కాంగ్రెస్ సర్కారు కూడా అదే డిమాండ్‌ను వినిపిస్తోంది. కానీ అదే డిమాండ్‌పై పాలకులకు స్పష్టంగా ఒక కార్యాచరణగానీ, పోరాట పటిమగానీ లేకపోవటం శోచనీయం. ఆ ప్రాజెక్టుకు సంబంధించి 2023లో కేసీఆర్ ప్రభుత్వం ట్రయల్ రన్‌ను ప్రారంభించింది. రేవంత్ రెడ్డి సర్కారు కూడా ఈ యేడాది ఆరంభంలో అదే ట్రయల్ రన్‌ను చేపట్టింది. కానీ రెండు ప్రభుత్వాలూ నీళ్లను లిఫ్ట్ చేసేందుకు మాత్రం ఏ ఒక్క రోజూ ప్రయత్నించకపోవటం గమనార్హం. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో 70 టీఎమ్‌సీల నీటి నిల్వ సామర్థ్యం ఉంది. ఆ మేరకు నీటిని నిల్వ చేయగలిగితే రైతులకు ఎంతో మేలు జరిగేది. పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసి, నీటిని నిల్వ చేయకపోవటం వల్ల ప్రతీయేటా గోదావరి నుంచి మూడు వేల టీఎమ్‌సీలు సముద్రం పాలవుతున్నాయని నీటిపారుదల నిపుణులు నెత్తీనోరు బాదుకుంటున్నారు. ఎల్‌నినో వియలతాండవం చేస్తున్న ప్రస్తుత తరుణంలో కూడా ఆ నది నుంచి వెయ్యి టీఎమ్‌సీలు సముద్రంలో వృథాగా కలిపిపోయాయంటే ఆ పాపం ఎవరిది? ప్రతీ చుక్క నీటిని ఒడిసిపట్టండంటూ ప్రజలకు పదే పదే విజ్ఞప్తులు చేసే ప్రభుత్వం... గోదావరి నుంచి సముద్రంలో కలిసే నీటిని ఎందుకు ఒడిసిపట్ట లేకపోతోంది? ఇది ముమ్మాటికీ పాలకుల వైఫల్యానికి నిదర్శనమే. ఇక ప్రస్తుతం తీవ్ర వివాదంగా మారిన జూరాల విషయానికొస్తే... ఈ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అతి జాగ్రత్తతోపాటు అత్యంత జాగ్రత్తగా వ్యవహరిస్తోం దంటున్నారు సాగునీటిరంగ నిపుణులు. ఇప్పటికిప్పుడు జూరాలలో 8 టీఎమ్‌సీల నీరు నిల్వ ఉంది. వాటిని విడుదల చేసి, రైతాంగాన్ని ఆదుకోవాల్సిన ప్రభుత్వం చోద్యం చూస్తోంది. ఈ అంశంలో రేవంత్ సర్కారు ఎక్కువ భయపడుతున్నట్టుగా కనబడుతోంది. ఎందుకంటే ఇప్పుడు ప్రతీ ఊరికీ మంచినీరు స్థానంలో, ప్రతీ ఇంటికీ మంచినీరు అందుతోంది. ఒకవేళ ఇప్పటికిప్పుడు జూరాలతోపాటు ఇతర ప్రాజెక్టుల్లోని నీటిని విడుదల చేస్తే... మున్ముందు తాగునీటికి కటకట ఏర్పడుతుందనే ఆందోళన ప్రభుత్వ పెద్దలను వెంటాడుతోంది. ఇప్పటిదాకా తాగునీటికి ఢోకా లేకుండా పోయిన నేపథ్యంలో భవిష్యత్తులో ఒక్కసారిగా తాగటానికి నీరు లేక గొంతెండితే తమ పరిస్థితి పూర్తిగా కిందా మీదా అవుతుందనే భావన వారిలో నెలకొంది. అందుకే ఈ తాత్సారం. ఎల్‌నినో గురించి పర్యావరణవేత్తలు, శాస్త్రవేత్తలు ఎప్పటి నుంచో హెచ్చరిస్తున్న నేపథ్యంలో ఈ పరిస్థితిని ముందే ఊహించి, తగు ప్రణాళికలు తీసుకుంటే పరిస్థితి ఇక్కడిదాకా వచ్చేది కాదుగదా? ఎల్‌నినో దృష్ట్యా వరి వేయొద్దు, ఆరు తడి పంటలు వేసుకోండంటూ రైతులను హెచ్చరిస్తే... అసలు ఇలా భయపడాల్సిన అవసరమే రాదు కదా? తీరా ఇప్పుడు వరి చేలు పొట్టదశకు వచ్చిన తర్వాత నీటిని విడుదల చేయలేం, రైతులు జాగ్రత్తలు తీసుకోండంటూ చెబితే అన్నదాత ఏం చేయాలి? ఈ క్రమంలో మన రాష్ట్ర మంత్రులు, కర్నాటకకు వెళ్లి, జూరాలకు మూడు టీఎమ్‌సీల నీటి విడుదలకు అక్కడి ప్రభుత్వాన్ని ఒప్పించటం హర్షణీయమే. అయితే అదే సమస్యకు శాశ్వత పరిష్కారం కాదు. అందుకే... ఇప్పటికైనా రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయటంపై సర్కారు దృష్టి సారించాలి. ఆ మేరకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలి

# టీఎంసీపై కక్ష రాజకీయాలు




ప్రజాస్వామ్య రాజకీయాల్లో ఎవరూ శాశ్వతం కారనేది ఒకటే శాశ్వత సత్యం. ఏ పార్టీ అయినా ప్రజల అభిమానం ఉన్నంతవరకే అధికారంలో ఉంటుంది. పార్టీల మధ్య సంయమనం, సామరస్యం ఉండాలి. ప్రజలు, ప్రజల నిర్ణయమే అంతిమం అనేది ప్రతీ పార్టీ గుర్తుంచుకోవాలి. కానీ బీజేపీ ఈ రాజకీయ నీతిసూత్రాలను ఏమాత్రం ఖాతరు చేయడం లేదు. విపక్షాలను వెంటాడి, వేధించి, తుదముట్టించే నిర్మూలన రాజకీయాలు చేస్తుండటం దురదృష్టకరం. బెంగాల్‌లో మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ)పై నడుపుతున్న కక్షపూరిత రాజకీయాలే ఇందుకు నిదర్శనం. మొన్నటిదాకా 'కాంగ్రెస్ ముక్త్ భారత్' అన్నారు. ఇప్పుడు 'తృణమూల్ కాంగ్రెస్ ముక్త్ బెంగాల్' అనేది ఆచరణలో చేసి చూపుతున్నారు. ఒక పార్టీని ఓడించడం వేరు, భూస్థాపితం చేయాలనుకోవడం వేరు. పార్టీని చీలికలు, పీలికలు చేయడం, అసలు గుర్తే లేకుండా చేయడం, ఎక్కడికక్కడ భౌతికంగా అణచివేయాలని చూడటం ఇవేవీ ప్రజాస్వామ్యానికి శోభించే విషయాలు కాదు.పార్టీ అంటే కేవలం ఒక పేరు కాదు, గుర్తు కాదు. అది ప్రజల విశ్వాసం, దశాబ్దాల రాజకీయ ప్రయాణం, కోట్లాది ఓటర్ల ఆశల సమాహారం. అలాంటి రాజకీయ పార్టీ గుర్తును ఒక ఎన్నికల ఆదేశంతో స్థగితం చేయడం అఖిలషణీయం కాదు. దాదాపు 28 సంవత్సరాల చరిత్ర కలిగిన పార్టీ, మూడుసార్లు ముఖ్యమంత్రిని అందించిన నాయకత్వం, కోట్లాది ఓటర్ల మద్దతు..ఇవన్నీ పక్కన పెట్టి, పార్టీ అసలైన పేరును, గుర్తును లేకుండా చేయడం ఏంది? పార్టీ అంతర్గత విభేదాలు కొత్త విషయం కావు. భారతీయ రాజకీయ చరిత్రలో ఎన్నో పార్టీల్లో విభేదాలు వచ్చాయి, కానీ వాటి పరిష్కారం ప్రజల తీర్పుతోనే జరిగింది. అయితే ఇక్కడ మా త్రం ఎన్నికల సంఘం జోక్యంతో కాగల కార్యం సాధిస్తున్నారు. ప్రజాస్వామ్య సూత్రాలకు అతీతంగా ఇదంతా కొనసాగుతున్నట్టు కనిపిస్తున్నది.రెండు వర్గాలు పార్టీపై హక్కు కోరుతున్నాయనే కారణంతో, పార్టీ గుర్తును నిలిపివేయడమంటే అసలు ఆ పార్టీని నడిపిన ప్రజల సంకల్పాన్ని అడ్డుకోవడమే. ఓటర్లు తమ ఓటును ఒక గుర్తుకు, ఒక సిద్ధాంతానికి, ఒక నాయకత్వానికి ఇస్తారు. ఆ గుర్తును తొలగించడమంటే వారి రాజకీయ స్వేచ్ఛను దెబ్బతీయడమే. ఇప్పటికే పశ్చిమబెంగాల్ ఎన్నికల సమయంలో ఓటర్ల జాబితా సవరణ పేరుతో లక్షలాది మంది ఓటర్లను తొలగించిన అంశం వివాదాస్పదమైంది. ఇప్పుడు అదే ఎన్నికల సంఘం ప్రధాన ప్రతిపక్ష పార్టీకి చెందిన పేరు, గుర్తును నిలిపివేయడం పలు అనుమానాలకు తావిస్తున్నది. స్వతంత్రం గా, సంపూర్ణ నిష్పాక్షికతతో వ్యవహరించాల్సిన సంస్థ ఒక రాజకీయ అజెండాకు అనుగుణంగా పనిచేస్తున్నదా? అనే ప్రశ్నలు సహజంగానే తలెత్తుతున్నాయి. ఎన్నికల సంఘం నియమాల వెనుక దాక్కోవడం కుదరదు. ప్రజల నమ్మకాన్ని కాపాడడం తప్పనిసరి. రాజకీయాలపై ఆధిపత్యా న్ని స్థిరపరుచుకోవడానికి బీజేపీ వేసే ఎత్తుగడలు రహస్యమేమీ కాదు. ప్రాంతీయ పార్టీలను వాడుకుని, అధికారం చేజిక్కించుకోవడం, తర్వాత ముక్కలు చెక్కలు చేయడం, ఏదో ఒక వర్గాన్ని కలిపేసుకోవడం వంటి అనైతిక అజెండాను బీజేపీ యథేచ్ఛగా అమలు చేస్తూనే ఉన్నది. ఇప్పుడు బెంగాల్ ఎన్నికల్లో విజయం సాధించిన నేపథ్యంలో తృణమూల్ కాంగ్రెస్‌ను లక్ష్యం గా చేసుకున్నది. ఆ పార్టీకి చెందిన పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలను తనవైపు తిప్పుకున్నది. ఇప్పుడు ఏకంగా ఆ పార్టీ అస్తిత్వాన్నే రూపుమాపే ఎత్తుగడలను అమలుచేస్తున్నది. ఇందుకు శివసేన ఉదాహరణ ఇప్పటికే ఉన్నది. బెంగాల్‌లో గత ఎన్నికల్లో బీజేపీకి 45 శాతం ఓట్లు వస్తే, టీఎంసీకి 40 శాతానికి పైగానే ఓట్లు వచ్చాయనేది గమనార్హం.బీజేపీ తన ప్రస్థానం ఎక్కడ నుంచి మొదలైందో ఒకసారి గుర్తు చేసుకోవాలి. అసలే సీట్లు లేని, ఆ తర్వాత కేవలం రెండు స్థా నాలకే పరిమితమైన స్థితిని చూసింది. తన విధానాలతో ఏమాత్రం ఏకాభిప్రాయం లేని ప్రత్యర్థి పార్టీలు బీజేపీని లక్ష్యంగా చేసుకుంటే ఏం జరిగేదో ఊహించుకోవాలి. మనది బహుళ పార్టీ రాజకీయ వ్యవస్థ. రాజకీయ ప్రత్యర్థులను రం గంలోనే లేకుండా చేయాలనే దుగ్ధ ప్రజాస్వామ్యానికి చేటు కలిగిస్తుందని చెప్పక తప్పదు.

# బాలుడిపై లైంగిక వేధింపులు..

## -నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష

**పాల్గర్:**

మైనర్ బాలుడిని లైంగికంగా వేధించిన కేసులో ఓ నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష పడింది. మహారాష్ట్రలోని పాల్గర్ కోర్టు ఆ తీర్పును ఇచ్చింది. డిఫెన్స్ చేసిన వాదనలను కోర్టు కొట్టిపారేసింది. జన సాంద్రత ఉన్న ప్రదేశంలో ఇలాంటివి జరగవని వాదించినా.. కోర్టు మాత్రం ఆ అభిప్రాయాలను తిరస్కరించింది. బాధితుడి వాంగ్మూలాన్ని తీసివేయలేమని కోర్టు చెప్పింది. స్పెషల్ జడ్జీ ఏహెచ్ కషికర్ తీర్పును ఇస్తూ 41 ఏళ్ల మధు ధర్మ గోవారిని నిందితుడిగా తేల్చారు.పాల్గర్ జిల్లాలోని వసాయికి చెందిన అతనిపై ఐపీసీ, పోక్సో చట్టం కింద కేసు బుక్ చేశారు. లైంగిక దాడి జరిగిన సమయంలో బాలుడి వయసు 14 ఏళ్లు మాత్రమే. 2020 డిసెంబర్ 12వ తేదీన ఈ ఘటన జరిగింది. ఆ రోజున ఇంటిపై



పావురాలకు దానా వేస్తున్న సమయంలో పక్కింటిలో ఉన్న నిందితుడు ఆ చిన్నారిని బలవంతంగా రూమ్‌లోకి తీసుకెళ్లాడు. చేతులు కట్టేసి, లైంగికంగా వేధించాడు.కానీ చివరకు ఆ బాలుడు అక్కడ నుంచి పారిపోయాడు. జరిగిన సంఘటన గురించి ఇంట్లో వాళ్లకు చెప్పడంతో.. పోలీసులకు తెలియజేశారు. దీంతో ఎఫ్ఐఆర్ నమోదు చేసి విచారణ చేపట్టారు. పోక్సో చట్టం కింద నిందితుడికి 20 ఏళ్ల కఠిన శిక్ష విధించారు. ఐపీసీలోని 377 సెక్షన్ ప్రకారం పదేళ్ల జైలుశిక్ష పడింది. 30 వేల ఫైన్ వేశారు. ఆ అమౌంట్‌ను బాధితుడికి ఇవ్వాలని ఆదేశించారు. రూల్స్ ప్రకారం బాధితుడికి మరింత ఆర్థిక సాయం చేయాలని స్థానిక అధికారులను కోర్టు ఆదేశించింది.

vaartha sandhya
వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు
vaarthasadhya@gmail.com
epaper.vaarthasadhya.com

# సింగరేణిలో పలు సమస్యలపై డైరెక్టర్ ఆపరేషన్ కు మెమొరండం

**-టీబీజీకేఎస్,బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో**




**రామగిరి, సెప్టెంబర్ 24,(వార్త సంధ్య ) :**
బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు రాష్ట్రంలో కరెంటు సమస్యలు రాకుండా నాణ్యమైన అధిక బొగ్గు అందించాలని,సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు,మాజీ మంత్రులు,టీబీజీకేఎస్ నాయకత్వం ఆధ్వర్యంలో హైదరాబాదులోని సింగరేణి భవన్ ముందు ధర్నా నిర్వహించారు. హైదరాబాద్‌లోని సింగరేణి భవన్ వద్ద తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం టీబీజీకేఎస్,బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో "చలో సింగరేణి భవన్" కార్యక్రమంలో ధర్నా నిర్వహించి చర్చలు జరిపి డైరెక్టర్ ఆపరేషన్ కు మెమొరండశీ ఇచ్చారు. సింగరేణి సంస్థలో నిర్వహించే మెడికల్ బోర్డులను నెలకు మూడుసార్లు నిర్వహించి,100% అన్ఫిట్ చేయాలి,కార్మికులకు వైద్యపరమైన సమస్యల పరిష్కారంలో జాప్యం లేకుండా చూడాలి.కార్మికులపై భారంగా ఉన్న పేర్స్‌పై ఇన్‌కమ్ ట్యాక్స్‌ను మాఫీ చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలి.సింగరేణి సంస్థకు జెన్కో నుండి రావాల్సిన 67 వేల కోట్ల మొండి బకాయిలను వెంటనే వసూలు చేసి సంస్థకు చెల్లించాలి. సెప్టెంబర్ 9వ తేదీన ప్రస్తుత గుర్తింపు కార్మిక సంఘం కాలపరిమితి పూర్తయినందున,సింగరేణిలో వెంటనే గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహించాలి.కార్మికుల భద్రత,సంక్షేమం సంస్థ పట్ల వారి అంకితభావాన్ని దృష్టిలో ఉంచుకొని,వారి న్యాయమైన డిమాండ్లను సానుకూలంగా పరిశీలించి అమలు చేయాలి.విద్యుత్ సరఫరా కోసం బొగ్గు సరఫరా పెంచాలి,తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ కోతలు,నాణ్యమైన విద్యుత్ సరఫరా లేకపోవడం వల్లరైతులు, పారిశ్రామిక రంగం,వ్యాపారులు,అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలోని జన్కో సంస్థలకు అవసరమైన మేరకు నాణ్యమైన బొగ్గును సరఫరా చేసి,రాష్ట్రంలో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని సింగరేణి యాజమాన్యాన్ని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కోరింది.కార్మికుల సంక్షేమం,సంస్థ అభివృద్ధి,ఉత్పత్తి పెంపు మరియు రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను సమన్వయం చేస్తూ,పై డిమాండ్లపై సింగరేణి యాజమాన్యం,సంబంధిత ప్రభుత్వం తక్షణమే సానుకూల నిర్ణయాలు తీసుకోవాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం,బీఆర్ఎస్ డిమాండ్ చేస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు కొప్పుల ఈశ్వర్,అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి, అర్జీ 3,ఎపిఏ ఉపాధ్యక్షులు నాగేల్లి సాంబయ్య,సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఇసంపల్లి రమేష్,ఏఎల్పి పిట్ సెక్రటరీ వివి గౌడ్, బేస్ వర్క్ షాప్ పిట్ సెక్రటరీ భోగం.పూర్ణకర్,గొర్రె క్రాంతి యాదవ్,పూసల శేఖర్,బండి బాబురావు,విజయ్,తరుణ్, అంజయ్య నాయకులు,కార్మికులు,కార్మిక నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ పొందనున్న జి.ఎం కు ఆత్మీయ సన్మానం



**రామగిరి, సెప్టెంబర్ 24,(వార్త సంధ్య ) :**
గురువారం జి.ఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో భాగంగా ఈ నెలాఖరున ఉద్యోగ విరమణ పొందనున్న కార్పొరేట్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్ జనరల్ మేనేజర్ ఎ.మనోహర్ - సవిత దంపతులను రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ - తిరుమల దంపతులు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు - వెంకట లక్ష్మి దంపతులు, ఏరియాలోని వివిధ గనుల, విభాగాధిపతులతో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎ.మనోహర్ సింగరేణి సంస్థలో 38 సంవత్సరాల పాటు వివిధ ఏరియాలలో, వివిధ గనులు, విభాగాలలో, వివిధ హోదాలలో విధేయతతో, అంకితభావంతో అందించిన సేవలు అందరికీ ఆదర్శమన్నారు.పలు సంస్కరణలు చేపట్టి ఉన్నతాధికారుల మన్ననలు పొందారన్నారు.ఉద్యోగ విరమణ అనంతరం వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజిఎం యం.రామ్మోహన్, అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్, ఏరియా ఇంజినీర్లు ఎ.ఉదయ భాస్కర్, ప్రాజెక్ట్ ఆఫీసర్లు ప్రవీణ్ వి ఫ్యాటింగ్, జె. రాజశేఖర్, విభాగాధిపతులు బి.టి.మురళీ కృష్ణ, సి.జె.సురేఖ, బి.సుదర్శనం, రవి కుమార్, జి.లక్ష్మీనారాయణ, అప్సర్ పాషా, కళ్యాణ్ చక్రవర్తి, షబ్బీరుద్దీన్, రాజారవిచరణ్, ఆర్.రాజేశ్వరి, ఆసిఫ్ యాసిన్, మేనేజర్లు రావుల పాపయ్య, భరత్ కుమార్, ఇతర అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# షెడ్యూల్ కులముల విద్యార్థుల సంక్షేమానికి 1 కోటి 81 లక్షల తో వసతి గృహంకు భూమి పూజ

**-విద్యార్థులకు అందుబాటులో వసతి గృహ ఏర్పాటు**

**-రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద**



**సెప్టెంబర్ 24,(వార్త సంధ్య ) :**
జైపూర్ మండలం కేంద్రంలో విద్యారంగ అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, ఇందులో భాగంగా విద్యార్థుల సౌకర్యార్థం షెడ్యూల్ కులముల సంక్షేమ వసతి గృహ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. గురువారం జిల్లాలోని జైపూర్ మండల కేంద్రంలో షెడ్యూల్డ్ కులముల సంక్షేమ వసతి గృహ నిర్మాణానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డి.సి.పి. ఎ.భాస్కర్, షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, మండల తహసిల్దార్ వనజా రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీపతి బాపు, డి.సి.సి. ప్రతినిధి రఘునాథ్, చెన్నూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తివారి లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ షెడ్యూల్ కులముల విద్యార్థుల సంక్షేమం దిశగా 1 కోటి 81 లక్షల రూపాయల సి.ఎస్.ఆర్. నిధులతో వసతి గృహ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. చెన్నూర్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని, 1 కోటి 50 లక్షల రూపాయలతో జూనియర్ కళాశాలలో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. మండలంలోని సోమనపల్లి గ్రామంలో 200 కోట్ల రూపాయలతో 2 వేల 500 మంది విద్యార్థులకు వసతి కల్పించేలా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. చెన్నూర్ ప్రాంతంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, కోటపల్లి మండలంలో సైతం షెడ్యూల్ కులముల వసతి గృహ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మందమర్రి ప్రాంతంలోని భూములలో సింగరేణి సంస్థ సమన్వయంతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. చెన్నూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, రామకృష్ణాపూర్ సమీప ప్రాంతాల ప్రజల కోసం మందమర్రి మండల కేంద్రంలో 50 పడకలతో ఆసుపత్రి ఏర్పాటుకు ప్రతిపాదించడం జరిగిందని తెలిపారు. ఈ ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా ఆర్.కె. ఓ.సి.లో నూతన గని ఏర్పాటుకు కృషి చేస్తున్నామని, మండల కేంద్రంలోని సింగరేణి స్కిల్ డెవలప్మెంట్ కేంద్రంలో జర్మనీ భాష నేర్పించి విదేశాలలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వచ్చే సంవత్సరం గోదావరి పుష్కరాల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా 70 కోట్ల రూపాయలతో పుష్కర ఘాట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.అంతకుముందు జిల్లా కలెక్టర్, మండల తహసిల్దార్ తో కలిసి మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న సదుపాయాలు, విద్యా బోధన, పరిసరాలను పరిశీలించారు. ఇంటర్మీడియట్ విద్యార్థులతో మాట్లాడి వసతుల కల్పనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు బ్యాగులు, బూట్లను పంపిణీ చేశారు.
ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# పోచమ్మ గుడి నుండి స్మశాన వాటిక వరకు స్థంబాల ఏ ర్పాటు



**మల్లాపూర్ : సెప్టెంబర్ 24,(వార్త సంధ్య ) :**
సాతారం గ్రామంలో ప్రజల సౌకర్యం, భద్రతను దృష్టిలో ఉంచుకుని పోచమ్మ గుడి నుండి శ్మశానవాటిక వరకు స్తంభాల ఏర్పాటు పనులు చేపట్టడం జరిగింది ఈ మార్గంలో రాత్రి వేళల్లో ప్రజలకు ఇబ్బందులు లేకుండా, రాకపోకలకు మరింత సౌకర్యంగా ఉండేలా స్తంభాలను ఏర్పాటు చేస్తున్నారు. గ్రామంలోని ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు సాతారం సర్పంచ్ చెక్కపల్లి కిషన్ గౌడ్ తెలిపారు.
ప్రజల అవసరమే ప్రాధాన్యతగా... గ్రామ అభివృద్ధే లక్ష్యంగా... సాతారం గ్రామం అభివృద్ధి పథంలో ముందుకు తీసుకోని వెళ్తా అని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బేతి జగన్ రెడ్డి.వార్డు సభ్యులు జెడి ముత్యం.అచ్చ చిన్న రాజన్న. ఆర్మూర్ శ్రీనివాస్.కార్యదర్శి వినోద్ .మరియు కొప్పెర నడిపి. హనుమంతు గున్నల శ్రీనివాస్. గుర్రం నరసయ్య. గడ్డం లింగారెడ్డి. మక్కల సతీష్. చెక్కపల్లి మహేష్.నేతుల అశోక్. మెడకొక్కుల వెంకటేష్ పోతర్ల రఘుపతి.సురేష్.కార్తీక్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

# 45 లక్షల టన్నుల బొగ్గు ఏమైందని ప్రభుత్వాన్ని నిలుదీసిన బిఆర్ఎస్ నాయకులు

**-బిఆర్ఎస్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్**



**,జైపూర్, సెప్టెంబర్ 24,(వార్త సంధ్య ) :**
జైపూర్ మండల కేంద్రంలోనీ ఎస్టిపిపి కేంద్రాన్ని మంచిర్యాల జిల్లా టిఆర్ఎస్ అధ్యక్షుడు బాల్క సుమన్ ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ ప్రముఖ నాయకులైన మాజీ మంత్రి జోగు రామన్న, కోవలక్ష్మి, కోనేరు కోనప్ప, దుర్గం చిన్నయ్య తదితరుల నాయకులతో కలిసి జైపూర్ పవర్ ప్లాంట్ ను సందర్శించారు. మొదట అధికారులు అనుమతి లేదని అవమానించి నిరాకరించిన చివరికి తప్పనిసరి పరిస్థితుల్లో పవర్ ప్లాంట్ లోపలికి వెళ్లడానికి అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ 45 లక్షల టన్నుల బొగ్గు ఏమైందని ప్రభుత్వాన్ని నిలదీశారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రోజుకు రెండు యూనిట్లలో కలుపుకొని 1000 యూనిట్ల విద్యుత్తు ఉత్పత్తి అయ్యేదని ఇప్పుడు కేవలం ఒక యూనిట్ ద్వారా 400 యూనిట్ మాత్రమే కరెంటు ఉత్పత్తి అవుతుందని తన ఆవేదన వ్యక్తం చేశారు. మూడవ యూనిట్ పనులు వేగవంతంగా జరగడంలేదని రెండు యూనిట్లలో కేవలం ఒక్క యూనిట్ పనిచేస్తుందని ప్రజలకు తెలియజేశారు. పవర్ ప్లాంట్ లో అధికారులు ఉద్యోగాలు అమ్ముకుంటూ భూ నిర్వాసితులకు ఇక్కడి యువతకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని తను అధికారంలో ఉన్నప్పుడు లోకల్ యువతకు అవకాశం కల్పించినానని అన్నారు. కాంగ్రెస్ అంటేనే కరెంటు కోతలు, సాగునీరు, తాగునీరు వ్యవసాయానికి ఉపయోగపడే విత్తనాలు ఎరువులు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ మంత్రి జోగు రామన్న ప్రజలకు తెలియజేశారు. కాంగ్రెస్ అంటేనే దోపిడీ దొంగల రాజ్యమని దోచుకోవడం దాచుకోవడం తప్ప ప్రజలకు అభివృద్ధి చేయడం చేతకాదని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి కార్యకర్త ఒక సైనికుల పనిచేసి రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించడానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు నియోజక వర్గం,మండలం జిల్లా స్థాయిలో ఉన్న ప్రముఖ బి.ఆర్.ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# యాల పాల లేని ఆర్ టీ సి బస్సులు.

**-సమయానికి రాక ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు**

**-ప్రజావాణి లో పిర్యాదు చేసిన పట్టించు కొని అధికారులు.**



**/మల్లాపూర్ సెప్టెంబర్ 24,(వార్త సంధ్య ) :**
ఖానాపూర్ టు మెట్ పల్లి ప్రతి రోజుఅత్య దికంగా ప్రయాణం చేసే రూటు.ప్రజలు వారి అవసరల రీత్యా ప్రయాణం చేస్తూ ఉంటారు సమస్య ఏమి అంటే పొద్దున సమయం చాలా మంది ఆఫీస్ లకు స్కూల్స్. లకు పాల వాళ్లు. దూర ప్రయాణం చేసే వారికీ పొద్దున్నే బస్సులు లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రయాణికులు వాపోతున్నారు.పొద్దున్నే ఓబుళపూర్ నుండి ముత్యం పేట్ వరకు ప్రయాణికులు బస్సు కొరకు వేచి చూడాల్సిన పరిస్థితి.ఒక్కోసారి 2 నుండి 3 బస్సులు ఒకే సారి రావడం జరుగుతుంది. సాయంత్రం సమయం లో కుడా బస్సులు సమయానికి నడుపాలని కోరుకుంటున్నారు.ప్రజావాణి లో కుడా పిర్యాదు చేసిన పట్టించు కోవడం లేదని ప్రజలు ప్రయాణికులు వాపోతున్నారు ఖానాపూర్ నుండి మొదటి బస్సు కనీసం 6:15 బయలు దేరేలా చూడాలని ప్రయాణికులు ప్రజలు మెట్ పల్లి డిపో మేనేజర్ ని కోరుతున్నారు

# సేవా సిబ్బందికి ప్రత్యేక పూజలు.. అన్నప్రసాద వితరణ

**దుబ్బాక సెప్టెంబర్ 24,(వార్త సంధ్య ) :**
కత్తి కార్తిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహిస్తున్న శ్రీ సిద్ధి వినాయక స్వామి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా 11వ రోజు దుబ్బాకలోని 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, దుబ్బాక, మిరుదొడ్డి, భూంపల్లి మండలాలకు చెందిన ఆశా వర్కర్లను ప్రత్యేకంగా ఆహ్వానించారు. ప్రజలకు నిరంతరం సేవలందిస్తున్న వారి సేవలను గౌరవిస్తూ శ్రీ సిద్ధి వినాయక స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బంది, ఆశా వర్కర్లు, వారి కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ స్వామివారిని ప్రార్థించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. కార్యక్రమంలో సిబ్బంది, ఆశా వర్కర్లు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.



vaartha sandhya
వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు
vaarthasadhya@gmail.com
epaper.vaarthasadhya.com

# నీట్ పీజీ ఫలితాలు విడుదల



**న్యూఢిల్లీ సెప్టెంబర్ 24,(వార్త సంధ్య ) :**
నీట్-పీజీ 2026 ఫలితాలను నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ గురువారం విడుదల చేసింది. ఎన్‌బీఈఎమ్ఎస్ అధికారిక వెబ్ సైట్‌లో ఫలితాలు చూసుకోవచ్చని బోర్డు తెలిపింది. అభ్యర్థుల వ్యక్తిగత స్కోర్ కార్డు అక్టోబర్ 1 నుంచి వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచుతామని బోర్డు వెల్లడించింది.ఈ సారి క్యాటగిరీల వారీగా అర్హత కటాఫ్ మార్కులను కూడా బోర్డు రిలీజ్ చేసింది. జనరల్/ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు 262 మార్కులు, జనరల్ పీడబ్ల్యూడీ అభ్యర్థులకు 244 మార్కులు, ఎస్సీ,ఎస్టీ, ఓబీసీలకు 226 మార్కులు కటాఫ్ గా నిర్ణయించారు.

# పోలీసులగ్యాంగ్‌రేప్..

**- యూపీలో మహిళపై నలుగురు సామూహిక లైంగిక దాడి**
**-ఇద్దరు పోలీసులు, ఇద్దరు సీఆర్‌పీఎఫ్ సిబ్బంది అరెస్టు**



**లక్నో సెప్టెంబర్ 24,(వార్త సంధ్య ) :**
బీజేపీ పాలిత ఉత్తర్ ప్రదేశ్‌లోని అమ్రోహా జిల్లాలో హసన్‌పూర్‌కు తీర్థయాత్రకు వచ్చిన ఒక 23 ఏండ్ల మహిళపై సామూహిక అత్యాచారం జరిగింది. ఈ ఘటనకు సంబంధించి హసన్‌పూర్ పోలీసు స్టేషన్‌కు చెందిన ఒక సబ్ ఇన్‌స్పెక్టర్, ఒక హెడ్ కానిస్టేబుల్, సీఆర్‌పీఎఫ్‌కు చెందిన ఒక ఇన్‌స్పెక్టర్, ఒక హెడ్ కానిస్టేబుల్‌ను అరెస్టు చేశారు. హర్యానాలోని ఫతేహాబాద్‌కు చెందిన ఒక మహిళ ఈనెల 20న తనకు తెలిసిన ఒక మహిళ చెప్పడంతో అమ్రోహాలోని పుణ్యక్షేత్రాలను సందర్శించేందుకు ముజఫర్‌నగర్ జిల్లాలోని సౌరంగ్ గ్రామానికి చెందిన సీఆర్‌పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ మోహిత్‌ను కలిసిందని అమ్రోహా ఎస్పీ లఖన్ సింగ్ యాదవ్ తెలిపారు. బాధితురాలు 21న హర్యానాలోని సోనిపట్‌లో మోహిత్‌ను కలిసింది. అక్కడ నుంచి వారు మీరట్‌కు వెళ్లారు. అక్కడ మోహిత్‌తో అతని సహోద్యోగి, రాజస్థాన్‌లోని అల్వార్‌కు చెందిన సీఆర్‌పీఎఫ్ హెడ్ కానిస్టేబుల్ లాలారామ్ యాదవ్ కలిశాడు.ఆ తర్వాత మోహిత్ తన పరిచయస్తుడైన పోలీసు ఇన్‌స్పెక్టర్ సంజయ్ తోమర్‌ను కలిసేందుకు అమ్రోహా జిల్లాలోని హసన్‌పూర్ పోలీసు స్టేషన్‌కు వచ్చాడు. సాధారణ దుస్తుల్లో ఉన్న సంజయ్ 22న పోలీసు స్టేషన్ గేటు వద్ద వారిని కలిశారు. ఆ తర్వాత వారు మోహిత్‌కు చెందిన కారులో జుల్‌పురి ఫామ్‌కు వెళ్లారు. అక్కడకు చేరుకున్న తర్వాత వారు రెండు గదులు తీసుకున్నారు. ఒకదాంట్లో మోహిత్, సంజయ్, లాలారామ్ ఉండగా, మరో గదిలో ఆ మహిళ ఉంది. కొద్దిసేపటి తర్వాత హెడ్ కానిస్టేబుల్ ప్రమోద్ కూడా వచ్చి చేరాడు. అనంతరం వారు మద్యం సేవించి ఆ మహిళపై సామూహిక అత్యాచారానికి పాల్పడినట్లు పోలీసులు తమ ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు నలుగురు నిందితులను అరెస్టు చేశారు.

# బెంగాల్ ఎన్నికల కోసం బీజేపీ 286.99 కోట్ల ఖర్చు

**5 రాష్ట్రాల్లో కాంగ్రెస్ పెట్టిన వ్యయం కంటే అధికం**



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24,(వార్త సంధ్య ) :**
ఈ ఏడాది ప్రారంభంలో ఎన్నికలు జరిగిన నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ మొత్తం రూ.248.55 కోట్లు ఖర్చుచేయగా కేవలం పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల కోసం బీజేపీ రూ.289.99 కోట్లు ఖర్చు చేసింది. ఎన్నికల కమిషన్‌కు సమర్పించిన వ్యయ వివరాల నివేదికల ప్రకారం అస్సాం, కేరళ, తమిళనాడు, బెంగాల్, పుదుచ్చేరిలో జరిగిన ఎన్నికలతో కలిసి మొత్తం ఐదు ఎన్నికల కోసం బీజేపీ చేసిన రూ.529.38 కోట్ల వ్యయంలో సగానికి పైగా వాటా బెంగాల్‌కే చెందుతుంది. బెంగాల్‌లో సాధారణ ప్రచారం కోసం రూ.217.16 కోట్లు, అభ్యర్థుల కోసం రూ.69.83 కోట్లు బీజేపీ ఖర్చు చేసింది. 2011లో అధికారాన్ని కోల్పోవడానికి ముందు దశాబ్దాల పాటు బెంగాల్‌ను పాలించిన సీపీఎం 197 స్థానాల్లో పోటీ చేసి ఒక స్థానాన్ని గెలుచుకుంది. అభ్యర్థులపై చేసిన ఖర్చుతో కలిపి మొత్తం రూ.8.23 కోట్లు ఖర్చు చేసినట్లు ఆ పార్టీ రాష్ట్ర విభాగం తెలిపింది. బెంగాల్‌లో బీజేపీకి ప్రధాన ప్రత్యర్థిగా ఉన్న తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ) వ్యయ వివరాల నివేదికను ఇంకా బహిర్గతం చేయలేదు.

# యూపీలో ఘోర బస్సు ప్రమాదం

**-ప్రయివేట్ స్లీపర్ బస్సులో చెలరేగిన మంటలు**
**-9 మంది సజీవదహనం.. మరికొందరికి గాయాలు**
**-రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, యూపీ సీఎం యోగి దిగ్భ్రాంతి**



**లక్నో సెప్టెంబర్ 24,(వార్త సంధ్య ) :**
ఉత్తర్‌ప్రదేశ్‌లో ఘోర బస్సు ప్రమాదం చోటుచేసుకుంది. గ్రేటర్ నోయిడాలోని జేవార్ విమానాశ్రయం సమీపంలో యమునా ఎక్స్‌ప్రెస్‌వేపై వెళ్తున్న ప్రయివేట్ స్లీపర్ బస్సులో మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో తొమ్మిది మంది సజీవ దహనమయ్యారు. మరికొందరికి గాయాలయ్యాయి. ప్రమాద సమయంలో బస్సులో 50 మందికి పైగా ప్రయాణికులు ఉన్నట్టు సమాచారం. మరోవైపు ఈ ప్రమాదంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి. బీహార్ రిజిస్ట్రేషన్‌తో ఉన్న రాజ్ కల్పనా ట్రావెల్స్ బస్సు 50 మంది ప్రయాణికులతో ఢిల్లీ నుంచి మహోబా వెళ్తోంది. ఈ క్రమంలో ప్రయాణికులు గాఢ నిద్రలో ఉన్న సమయంలో గ్రేటర్ నోయిడాలోని జేవార్ విమానాశ్రయం సమీపంలో బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. క్షణాల్లో మంటలు వ్యాపించడంతో పాటు దట్టమైన పొగ బస్సును కమ్మేసింది. అప్రమత్తమైన డ్రైవర్ బస్సును వెంటనే ఎక్స్‌ప్రెస్‌వే పక్కకు ఆపడంతో కొందరు ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. మరికొందరు ప్రాణభయంతో బస్సు నుంచి బయటపడేందుకు కిటికీల నుంచి దూకారు. అయితే తొమ్మిది మంది ప్రయాణికులు మాత్రం బయటకు రాలేక మంటల్లో చిక్కుకుని ప్రాణాలు కోల్పోయారు. మరికొందరికి గాయాలయ్యాయి.
దట్టమైన పొగతో ప్రయాణికుల ఆందోళన
బస్సులో మంటలు చెలరేగిన సమయంలో ఎక్కువ మంది ప్రయాణికులు గాఢ నిద్రలో ఉన్నట్టు ప్రమాదం నుంచి బయటపడిన ప్రయాణికులు తెలిపారు. మంటలు వ్యాపిస్తున్న విషయం గుర్తించేలోపే బస్సు మొత్తం దట్టమైన పొగతో నిండిపోయిందని చెప్పారు. దీంతో ఎటు వెళ్లాలో తెలియక ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారని తెలిపారు. పొగ కారణంగా బస్సు నుంచి బయటకు రావడం కష్టంగా మారిందని, దీనికి తోడు ప్రయాణికులంతా ఒక్కసారిగా బస్సులోంచి బయటకు పరుగులు తీయడంతో తోపులాట జరిగి కొందరు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు.
ఐదు ఫైరింజన్లతో మంటల అదుపు
సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని ఐదు ఫైరింజన్లతో మంటలను అదుపులోకి తీసుకొచ్చారని అధికారులు తెలిపారు. అయితే అప్పటికే బస్సులోని కొంతమంది ప్రయాణికులు మంటల్లో చిక్కుకున్నారని వెల్లడించారు. ఘటన అనంతరం పోలీసులు, ఫోరెన్సిక్ బృందాలు దర్యాప్తు చేపట్టాయి. ప్రాథమిక విచారణ ప్రకారం.. బస్సు ఏసీ వ్యవస్థలో ఏర్పడిన నిప్పురవ్వ కారణంగా ఇంజన్ లూబ్రికెంట్ ఆయిల్‌కు మంటలు అంటుకుని వేగంగా వ్యాపించినట్టు తెలుస్తోంది. అయితే ప్రమాదానికి పూర్తి కారణాలపై పోలీసులు, ఫోరెన్సిక్ బృందాలు దర్యాప్తు చేస్తున్నాయి. ప్రమాదం తర్వాత యమునా ఎక్స్‌ప్రెస్‌వేపై పోలీసులు ట్రాఫిక్‌ను నియంత్రిస్తున్నారు. కాలిపోయిన బస్సును అక్కడి నుంచి తొలగించే చర్యలు చేపట్టారు. మృతుల గుర్తింపు, గాయపడిన వారి వివరాలను అధికారులు సేకరిస్తున్నారు. ఈ ఘటనపై పలు సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేసి, బస్సు డ్రైవర్, కండక్టర్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘోర ప్రమాదంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు. ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కూడా ప్రమాదంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన వారికి సరైన చికిత్స అందించేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.2 లక్షలు, గాయపడిన వారికి రూ.50వేల చొప్పున పరిహారం ప్రకటించారు.

# యువతకు ఉద్యోగం ఎక్కడ?

**25 శాతం మందికి చదువు లేదు.. ఉద్యోగం లేదు**
**దేశవ్యాప్తంగా 250 జిల్లాల్లో తీవ్ర పరిస్థితి**
**తెలంగాణలోనూ ఆందోళనకర గణాంకాలు**
**మహిళలపై ఇంటి పనుల భారం**
**అవకాశాలకు దూరమవుతున్న యువతః పీఎల్ఎఫ్ఎస్ గణాంకాలు**
**'వికసిత్ భారత్' నినాదాల మధ్య ఉపాధి సంక్షోభంపై ప్రశ్నలు**




**న్యూఢిల్లీ సెప్టెంబర్ 24,(వార్త సంధ్య ) :**
దేశ యువత భవిష్యత్తుపై కేంద్రంలోని మోడీ ప్రభుత్వానికి మరోసారి గణాంకాలు ప్రశ్నలు సంధిస్తున్నాయి. 2025 జిల్లా స్థాయి పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే (పీఎల్ఎఫ్ఎస్) ప్రకారం దేశంలోని దాదాపు 250 జిల్లాల్లో 15--29 ఏండ్ల యువతలో 25 శాతం మందికి పైగా ఉద్యోగం, విద్య, వృత్తి శిక్షణ... ఈ మూడింటిలో ఏదీ చేయడం లేదు (నాట్ ఇన్ ఎంప్లాయిమెంట్, ఎడ్యుకేషన్ ఆర్ ట్రైనింగ్ -- నీట్). కేంద్ర గణాంక, కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖ విడుదల చేసిన ఈ నివేదిక దేశంలో యువతకు విద్య తర్వాత ఉపాధి అవకాశాల పరిస్థితిపై ఆందోళన కలిగిస్తోంది.
**బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దారుణం**
దేశాన్ని 'వికసిత్ భారత్'గా తీర్చిదిద్దుతామని కేంద్ర ప్రభుత్వం పదేపదే చెప్తున్నప్పటికీ.. యువతలో గణనీయమైన వర్గం ఉద్యోగం కోసం ఎదురుచూస్తూ లేదా విద్యకు దూరంగా ఉండటం ఉపాధి విధానాలపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో పరిస్థితి మాత్రం ఆందోళనకరంగా ఉంది. ముఖ్యంగా బీహార్, యూపీ హర్యానా, పంజాబ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో దాదాపు మూడింట రెండు వంతుల జిల్లాల్లో యువతలో కనీసం నాలుగో వంతు నీట్ వర్గంలో ఉన్నట్టు సర్వే వెల్లడించింది. తెలంగాణ, ఏపీ, ఒడిశా, అసోం, రాష్ట్రాల్లోనూ దాదాపు సగం జిల్లాల్లో 15--29 ఏండ్ల యువతలో 25 శాతం మంది నీట్ వర్గంలో ఉన్నారు. దేశవ్యాప్తంగా సుమారు 600 జిల్లాలను ఈ నివేదిక పరిశీలించింది. కొన్ని సందర్భాల్లో పక్కపక్కనే ఉన్న జిల్లాలను కలిపి ఒక యూనిట్‌గా పరిగణించారు.
ఆందోళనకరంగా యువ మహిళల పరిస్థితి
ఇక్కడ 'నీట్' అంటే ఉద్యోగం, విద్య, శిక్షణలో లేని యువత అని అర్థం. అయితే వీరిలో కొందరు ఇంటి పనులు, పిల్లలు, కుటుంబ సభ్యుల సంరక్షణ వంటి వేతనాలకు నోచుకోని పనుల్లో ఉన్నారు. మరికొందరు సరైన ఉద్యోగం దొరకక ఉద్యోగాన్వేషణనే మానేస్తున్నారు. అయితే యువతలో ఇంత పెద్ద సంఖ్యలో విద్య, ఉపాధి, శిక్షణకు వెలుపల ఉండటం మాత్రం దేశంలో ఉపాధి అవకాశాలపై పదునైన ప్రశ్నను ముందుకు తెస్తోంది. ముఖ్యంగా యువ మహిళల పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉంది. సర్వే చేసిన జిల్లాల్లో దాదాపు మూడు వంతుల జిల్లాల్లో యువ మహిళల 'నీట్' రేటు 25 శాతానికి మించి ఉంది. ఇంటి పనులు, కుటుంబ సంరక్షణ బాధ్యతలు మహిళలను విద్య, ఉద్యోగాల నుంచి దూరం చేస్తున్నాయని ఈ గణాంకాలు సూచిస్తున్నాయి. దేశంలో యువతకు నైపుణ్యాలు, ఉద్యోగాలు కల్పించడంపై కేంద్ర ప్రభుత్వం 'స్కిల్ ఇండియా', 'వికసిత్ భారత్' వంటి కార్యక్రమాలను గొప్పగా ప్రచారం చేస్తోంది. కానీ కేంద్ర ప్రభుత్వ సర్వేలోనే తేలిందేంటంటే పెద్ద సంఖ్యలో యువత విద్య, ఉద్యోగం, శిక్షణకు దూరంగా ఉండటం. ఇప్పుడిది ప్రభుత్వ విధానాల అమలుపై చర్చకు దారితీస్తోంది.

# చైనా, అమెరికా మధ్య సంఘర్షణ, ఘర్షణలు వద్దు

**-వ్యూహాత్మక స్థిరత్వం కోసం కలిసి పనిచేద్దాం**
**- చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ పిలుపు**



**వాషింగ్టన్‌సెప్టెంబర్ 24,(వార్త సంధ్య ) :**
'చైనా-అమెరికా సంబంధాలనే మహానౌకను స్థిరమైన మార్గంలో నడిపించాలి' అని చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ వాషింగ్టన్, బీజింగ్‌లకు పిలుపునిచ్చారు. గురువారం వైట్ హౌస్‌లో ఆయన విస్తృత ప్రసంగం చేశారు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌తో కలిసి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను సంయుక్తంగా నిర్వహించాలని, ఇందుకు ఆరోగ్యకరమైన పోటీ, పరస్పర విశ్వాసం అవసరమని కోరారు. సాంకేతిక నియంత్రణలు, వాణిజ్య సుంకాలు, ప్రాంతీయ భద్రత వంటి సంక్లిష్టమైన భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ ద్వైపాక్షిక భాగస్వామ్యాన్ని కేవలం జాతీయ ప్రయోజనాలకు సంబంధించిన విషయంగా మాత్రమే కాకుండా, అంతర్జాతీయ స్థిరత్వానికి ఒక అనివార్యమైన స్తంభంగా షీ జిన్‌పింగ్ అభివర్ణించారు. మరోపక్క వాషింగ్టన్ , బీజింగ్ తమ ద్వైపాక్షిక వాణిజ్య సంధిని మరో రెండు నెలల పాటు పొడిగించడానికి అంగీకరించాయి. దీంతో తుది గడువు నవంబర్ 10, 2026 నుంచి జనవరి 10, 2027కి మారింది. అమెరికా స్వాతంత్ర్య 250వ వార్షికోత్సవం సందర్భంగా చైనా తరపున శుభాకాంక్షలు తెలుపుతూ షీ జిన్‌పింగ్ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. "వాషింగ్టన్, బీజింగ్‌లు తీసుకున్న చారిత్రక నిర్ణయాలు రాబోయే దశాబ్దాల పాటు ప్రపంచ అభివృద్ధిని తీర్చిదిద్దుతాయి" అని పౌరులను ఉద్దేశించి అన్నారు. "చైనా, అమెరికా రెండూ గొప్ప దేశాలు. ఇక్కడి ప్రజలూ గొప్ప వారే. మన స్నేహాన్ని కొనసాగించడానికి, సహకారాన్ని విస్తరించడానికి, మన రెండు దేశాల ప్రజల శ్రేయస్సును ప్రోత్సహించడానికి అధ్యక్షుడు ట్రంప్ ఆహ్వానం మేరకు నేను అమెరికా సందర్శిస్తున్నాను" అని అన్నారు. "మనం సంభాషణలను బలోపేతం చేసుకోవాలి. చైనా, అమెరికా దేశాల పరిస్థితులు భిన్నంగా ఉన్నప్పటికీ, నిష్కపటమైన, లోతైన, నిరంతర సంభాషణల ద్వారా ఒకరినొకరు బాగా అర్థం చేసుకోగలవు. విభేదాలను పక్కనపెట్టి ఉమ్మడి అంశాలను వెతుక్కోగలవు, పరస్పర విశ్వాసాన్ని పెంపొందించుకోగలవు. అధ్యక్షుడు ట్రంప్‌నకు, నాకు ఒకరిపై ఒకరికి గౌరవం ఉంది. మేము వ్యక్తిగత సత్సంబంధాలను పెంచుకుని, సంప్రదింపులు కొనసాగిస్తున్నాం. సంబంధాలను బలోపేతం చేసుకునేందుకు మా ప్రభుత్వ విభాగాలు కూడా ముందుకు రావాలని ప్రోత్సహిస్తున్నాము. మార్పిడులను పెంచడంలో మేము మా శాసనసభలకు మద్దతు ఇస్తాము" అని అన్నారు. వాణిజ్యం, సాంకేతికత , ప్రాంతీయ భద్రత వంటి రంగాలలో నెలకొన్న సంక్లిష్టమైన భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలను ప్రస్తావిస్తూ... జీరో-సమ్ పోటీని నివారించాల్సిన చారిత్రక బాధ్యత వాషింగ్టన్ , బీజింగ్‌లపై ఉందని షీ జిన్‌పింగ్ వాదించారు. ఈ ఏడాది ప్రారంభంలో అధ్యక్షుడు ట్రంప్ బీజింగ్ పర్యటన సందర్భంగా నెలకొన్న నిర్మాణాత్మక పురోగతిని ఆయన ప్రస్తావించారు. ఒక స్థిరపడిన శక్తికి, ఎదుగుతున్న శక్తికి మధ్య అనివార్యంగా సంఘర్షణ తప్పదనే భావనను షీ తిరస్కరించారు. దీర్ఘకాలిక శాంతిని నిర్ధారించడానికి, ఆరోగ్యకరమైన, పరిమితమైన పోటీకి, బలమైన సైనిక సంక్షోభ నివారణ యంత్రాంగాలకు, బహిరంగ దౌత్య మార్గాలకు ఆయన పిలుపునిచ్చారు. "నేను చాలాసార్లు చెప్పినట్లుగా, చైనా , యునైటెడ్ స్టేట్స్, రెండు ప్రధాన దేశాలుగా, సహకారం వల్ల లాభపడతాయి, ఘర్షణలో రెండూ నష్టపోతాయి. మనం పోటీ గురించి ప్రస్తావించకుండా ఉండాల్సిన అవసరం లేదు, కానీ మన పోటీ ఆరోగ్యకరమైనదిగా ఉండాలి . పరిమితుల్లోనే ఉండాలి. అది ఒకరిని ఒకరు అందుకోవడానికి చేసే పరుగు పందెంలా ఉండాలి, అంతేగానీ ఒకరు గెలుస్తారో ఓడిపోతారో తేల్చే కుస్తీలా ఉండకూడదు" అని షీ పేర్కొన్నారు. "చైనా , యునైటెడ్ స్టేట్స్ మన మధ్య ఎలాంటి సంఘర్షణ, ఘర్షణ ఉండకూడదనే గీతను తప్పక పాటించాలి. మన రెండు దేశాల సైన్యాలు క్రమం తప్పకుండా సంప్రదింపులు జరుపుకోవాలి. సంక్షోభ సమాచార ప్రసారం, నివారణ కోసం యంత్రాంగాలను మెరుగుపరచుకోవాలి" అని ఆయన అన్నారు.


vaartha sandhya
వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు
vaarthasadhya@gmail.com
epaper.vaarthasadhya.com



## అందాల గత్తర లేపిన రకుల్..

# పాకిస్థాన్ ఏజెంట్ ఇండియాకు వస్తే..

### హిలేరియస్‌గా 'ఉడ్తా తీర్' ట్రైలర్!




బాలీవుడ్ హీరో ఆయుష్మాన్ ఖురానా, టాలెంటెడ్ హీరోయిన్ సారా అలీ ఖాన్ జంటగా నటిస్తున్న తాజా యాక్షన్-కామెడీ చిత్రం 'ఉడ్తా తీర్'(ఖస్ఖు ఎవవతీ). ఆకాష్ ఎ. కౌశిక్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ట్రైలర్ తాజాగా విడుదలై సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతోంది. ఈ చిత్రంలో ఆయుష్మాన్ ఖురానా 'బిలాల్' అనే పాకిస్తానీ ఇంటెలిజెన్స్ ఏజెంట్ పాత్రలో కనిపించబోతున్నాడు. రహస్య మిషన్‌లో భాగంగా భారత్‌కు వచ్చిన అతను, అనుకోని ప్రమాదం కారణంగా తన జ్ఞాపకశక్తిని కోల్పోతాడు. ఇక అసలు కథ అక్కడి నుంచే మొదలవుతుంది. జ్ఞాపకశక్తి కోల్పోవడంతో తాను పాకిస్తాన్ తరపున గూఢచారిగా వచ్చానన్న విషయాన్ని పూర్తిగా మరచిపోతాడు. అంతేకాదు, భారతదేశంలో ఉంటున్న సమయంలో అతడిలో విపరీతమైన దేశభక్తి పుట్టుకొచ్చి, తనే స్వయంగా ఇండియా కౌంటర్ టెర్రరిజం స్క్వాడ్ ఆఫీసర్ అని బలంగా నమ్ముకుంటాడు. పాకిస్తాన్ పంపిన గూఢచారి అనుకోకుండా ఇండియాకు అనుకూలంగా మారిపోయి, అక్కడే దేశభక్తుడిగా తిరుగుతుండటంతో పాకిస్తాన్ హ్యాండ్లర్లకు తలనొప్పిగా మారుతుంది. అయితే అనంతరం జరిగిన సంఘటనలు ఏంటి అనేది ఈ సినిమా కథ. ఇందులో సారా అలీ ఖాన్ పవర్ ఫుల్ సీటీఎస్ ఆఫీసర్‌గా సందడి చేయనున్నారు. ఈ చిత్రంతో ఆకాష్ కౌశిక్ దర్శకుడిగా పరిచయం అవుతుండగా, కరణ్ జోహార్‌కు చెందిన 'ధర్మ ప్రొడక్షన్స్' మరియు గునీత్ మోంగాకు చెందిన 'సిఖ్యా ఎంటర్‌టైన్‌మెంట్' సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నాయి. ఈ సినిమాలో రాహుల్ బోస్, రామ్ కపూర్, గుషన్ గ్రోవర్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ స్పై-కామెడీ ఎంటర్‌టైనర్ ప్రపంచవ్యాప్తంగా అక్టోబర్ 9న థియేటర్లలో విడుదల కానుంది.

# 'జార్జ్‌క్రిష్'లో మానస

'దేవకి నందన వాసుదేవ' చిత్రంతో తెలుగు ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది హైదరాబాద్ సొగసరి మానస వారణాసి. 'కపుల్‌ఫ్రెండ్లీ' సినిమా ద్వారా యువతరానికి చేరువైంది. తాజాగా ఈ భామ తెలుగులో భారీ ఆఫర్‌ను దక్కించుకుంది. శర్వానంద్ నటిస్తున్న యాక్షన్ కామెడీ ఎంటర్‌టైనర్ 'జార్జ్‌క్రిష్'లో ఆమెను కథానాయికగా ఖరారు చేశారు.శ్రీను వైట్ల దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని రామబ్రహ్మం సుంకర నిర్మిస్తున్నారు. కథాగమనంలో మానస వారణాసి పాత్ర చాలా కీలకంగా ఉంటుందని, శర్వానంద్‌తో ఆమె ప్రేమాయణం ఆద్యంతం ఆసక్తిగా సాగుతుందని మేకర్స్ తెలిపారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్‌లో జరుగుతున్నది. సంక్రాంతికి విడుదలకానుంది.

# అక్టోబర్‌లో పట్టాలెక్కనున్న మెగా పవర్ స్టార్ 'RC17

### - సుకుమార్ మాస్టర్ ప్లాన్!



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, ప్రముఖ దర్శకుడు సుకుమార్ కాంబినేషన్‌లో వస్తున్న '=జ17' సినిమాపై టాలీవుడ్‌లో భారీ అంచనాలు ఉన్నాయి. 'రంగస్థలం' లాంటి పెద్ద హిట్ తర్వాత ఈ ఇద్దరి కలయికలో సినిమా వస్తుండటంతో అభిమానులు చాలా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే తాజా సమాచారం ప్రకారం, దసరా పండగ సందర్భంగా అక్టోబర్ 20న ఈ సినిమా పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించబోతున్నట్లు తెలుస్తుంది. ఆ తర్వాత నవంబర్ నుంచి రెగ్యులర్ షూటింగ్ మొదలుపెట్టాలని సుకుమార్ ప్లాన్ చేస్తున్నారు.ఈ సినిమా కోసం రామ్ చరణ్ తన లుక్‌ను మార్చుకుంటున్నారు. 'పెద్ది' సినిమా కోసం ఒక ప్రత్యేక లుక్‌లో కనిపించిన ఆయన, సుకుమార్ సినిమా కోసం మరింత బరువు తగ్గుతూ స్లిమ్‌గా మారుతున్నారు. ఇటీవల బేగంపేట ఎయిర్‌పోర్ట్‌లో ఆయన కనిపించిన తీరు చూసి అభిమానులు ఈ మేకోవర్ గురించి మాట్లాడుకుంటున్నారు. సుకుమార్ సినిమాలను చాలా పకడ్బందిగా తెరకెక్కిస్తారు కాబట్టి, షూటింగ్ మరియు పోస్ట్ ప్రొడక్షన్ పనులకు తగినంత సమయం కేటాయించి సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని చూస్తున్నారు. త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించిన నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను అధికారికంగా వెల్లడించనున్నారు.

# ఓటీటీలోకి మృణాల్ ఠాకూర్ 'పూజా మేరీ జాన్'.. ట్రైలర్ రిలీజ్!

బాలీవుడ్ నటిమణులు హూమా ఖురేషి మృణాల్ ఠాకూర్ ప్రధాన పాత్రల్లో నటించిన మోస్ట్ అవేటెడ్ క్రైమ్ థ్రిల్లర్ చిత్రం 'పూజా మేరీ జాన్' . దాదాపు నాలుగేళ్ల సుదీర్ఘ విరామం తరువాత ఎట్టకేలకు ఈ చిత్రం ప్రముఖ ఓటీటీ వేదిక జీ5 (వవ5) ద్వారా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అక్టోబర్ 2న ఈ సినిమా డిజిటల్ ప్రీమియర్ కానుందని అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్.మ్యాడాక్ ఫిలింస్ బ్యానర్‌పై దినేష్ విజన్, అమర్ కౌశిక్ సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రానికి నవజోత్ గులాటి దర్శకత్వం వహించారు. ఇందులో విపాషా అరవింద్ కో-డైరెక్టర్‌గా వ్యవహరించగా, విశాల్ మిశ్రా సంగీతం అందించారు. సమాజంలో ప్రేమ పేరుతో జరిగే అతివ్యామోహం, స్టాకింగ్, అనుమానాలు మరియు అకారణంగా ఎదురయ్యే నిందల నేపథ్యంలో ఈ సినిమా అత్యంత ఉత్కంఠభరితంగా సాగుతుంది. ఈ చిత్రంలో మృణాల్ ఠాకూర్ 'పూజా' అనే కీలక పాత్రలో నటిస్తుండగా, ఆమెకు అండగా నిలిచే లాయర్ 'సనా' పాత్రలో హూమా ఖురేషి కనిపించనున్నారు వీరితో పాటు విజయ్ రాజ్, విక్రమ్ సింగ్ చౌహాన్ తదితరులు ప్రధాన తారాగణంగా నటించారు. ఎమోషనల్ అండ్ సస్పెన్స్ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ సినిమాపై ప్రస్తుతం ప్రేక్షకులు మరియు సినీ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి

# 'లవ్ అండ్ వార్' విడుదల తేదీ ఖరారు..

### - సరికొత్త లుక్‌లో రణ్‌బీర్ కపూర్!




బాలీవుడ్ స్టార్ డైరెక్టర్ సంజయ్ లీలా భన్సాలీ తెరకెక్కిస్తున్న మోస్ట్ అవేటెడ్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ 'లవ్ అండ్ వార్' (ఖశీజవ ఉ ఔఖతీ) సినిమాపై సర్వత్రా భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రంలో ప్రముఖ నటుడు రణ్‌బీర్ కపూర్ ఎన్నడూ చూడని సరికొత్త మరియు వైవిధ్యమైన మాస్ అవతార్‌లో కనిపించనున్నారు. తాజాగా చిత్ర యూనిట్ విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతూ సినిమాపై హైప్‌ను విపరీతంగా పెంచేసింది. యుద్ధ నేపథ్యపు అంశాలతో కూడిన అద్భుతమైన ప్రేమకథా చిత్రంగా ఈ సినిమా తెరకెక్కుతోంది. భన్సాలీ టేకింగ్, విజువల్స్ ఈ సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లనున్నాయని సినీ వర్గాలు చెబుతున్నాయి. రణ్‌బీర్ కపూర్‌తో పాటు ఈ చిత్రంలో టాలెంటెడ్ నటీనటులు అలియా భట్, విక్కీ కౌశల్ కూడా ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. భన్సాలీ అద్భుతమైన దర్శకత్వ ప్రతిభకు తోడు ఈ ముగ్గురు స్టార్స్ స్క్రీన్ షేర్ చేసుకుంటుండటంతో ప్రేక్షకులు ఈ మూవీ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అన్ని హంగులను పూర్తి చేసుకుని ఈ భారీ సినిమాను ప్రపంచవ్యాప్తంగా 2027 జనవరి 21న గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు

The Publisher, Editor seggem kiran kumar 8-6-128/m,TKR collage road , Nandanavanam colony, kharmanghat,Rangareddy, Telangana - 500079.
mail : vaarthasandhya@gmail.com, www.vaarthasandhya.com epaper.vaarthasandhya.com. Cell : 73961 22101 , 99517 51662.